మన
# క్రాంతి
KR TV
ఇది వాస్తవ పత్రిక...

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati

సంపుటి: 02 సంచిక 108 | ఆదివారం 05 ఏప్రిల్ 2026 | ఎడిటర్ : సందెపల్లి క్రాంతి కుమార్ | పేజీలు: 8 | వెల: 3 రూ/-


## నేటి మాట

విశ్రాంతిగా కూర్చుని క్రమక్రమంగా అభివృద్ధి చెందుతాములే అని వేచిచూడకూడదు. వెంటనే ప్రారంభించాలి



-స్వామి వివేకానంద

## నీ కూతుర్ని పంపించు

### మహిళా ఖైదీతో ఏఎస్ఐ నీచపు బేరం

- పోలీస్ నీచపు ప్రవర్తన
- రూ.10 వేల బేరం
- బాధితురాలి ఫిర్యాదు
- అధికారుల సీరియస్ చర్య
- ఏఎస్ఐ సస్పెన్షన్




## నాకు టికెట్ నిరాకరించలేదు నేనే తప్పుకున్నాను

- టికెట్ నిరాకరణకు క్లారిటీ
- పార్టీకి ముందే సమాచారం
- పోటీకి దూరంగా నిర్ణయం
- రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం
- బీజేపీ లిస్ట్‌లో పేరు లేదు
- 210 సీట్లే లక్ష్యం




## పదో తరగతి విద్యార్థులకు తీపికబురు

### 7 మార్కులు కలపాలని బోర్డు నిర్ణయం

- ప్రశ్నపత్రాల్లో పొరపాట్లు
- హిందీకి 2 మార్కులు
- ఇంగ్లీష్‌కు 5 మార్కులు
- బోర్డు నిపుణుల నివేదిక
- గ్రేడ్స్ పెరుగుదల ఆశలు




## పాక్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు భారత్‌పై తీవ్ర హెచ్చరికలు

- యుద్ధం వస్తే చొరబాటు బెదిరింపు
- ఇళ్లల్లోకి వెళ్లి చంపేస్తామంటూ షాక్
- రక్షణ నిపుణుల విమర్శలు
- రాజ్‌నాథ్ సింగ్ కౌంటర్
- భారత్ గట్టి స్పందన హెచ్చరిక




# కార్పొరేట్ సంస్థలకు రేవంత్ సర్కార్ వార్నింగ్!




న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ (సీఎస్ఆర్) కింద వచ్చిన ఫండ్స్‌పై సీఎం రేవంత్ రెడ్డి అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిసింది. రాష్ట్రంలో ఉన్న కంపెనీలు, వాటి టర్నోవర్, ఇతర అంశాలను పరిగణలోకి తీసుకుంటే.. చాలా తక్కువగా నిధులు వచ్చాయని గుర్తించినట్లు సమాచారం. సీఎస్ఆర్ నిధులకు సంబంధించి దేశవ్యాప్తంగా 2021-22లో రూ.27,141 కోట్లు, 2022-23లో రూ.30,932 కోట్లు, 2023-24లో రూ.34,908 కోట్లు ఖర్చు చేసినట్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. తెలంగాణలో ఈ ఖర్చు 2021-22లో రూ.688 కోట్లు, 2022-23లో రూ.1,040 కోట్లు, 2023--24 లో రూ.1,054 కోట్లుగా ఉంది. జాతీయ స్థాయిలో సీఎస్ఆర్ విరాళాల వాటా రాష్ట్రంలో కేవలం 3 శాతం మాత్రమే ఉందని గుర్తించారు. ఇప్పటివరకు వచ్చిన సీఎస్ఆర్ ఫండ్స్ ఆశించిన స్థాయిలో లేవని, తెలంగాణలో కంపెనీలు, పరిశ్రమలు ఏర్పాటు చేసి సీఎస్ఆర్ ఫండ్స్ వేరే చోట ఖర్చు పెట్టడంపై అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై ప్రభుత్వంలో సీరియస్‌గానే చర్చ జరిగినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో సీఎస్ఆర్ నిధులపై ఇటీవల సీఎం రేవంత్ సమీక్షించారు. సీఎస్ఆర్ నిధుల సమీకరణతో పాటు సమర్థ వినియోగానికి ప్రత్యేక పాలసీ రూపొందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. రాష్ట్రానికి మరిన్ని సీఎస్ఆర్ ఫండ్స్ వచ్చేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నిర్ణయం తీసుకున్నది. రాష్ట్రంలోని కార్పొరేట్ సంస్థలు, పరిశ్రమలు తెలంగాణలోనే ఎక్కువ సీఎస్ఆర్ నిధులు ఖర్చు చేసేలా విధంగా చూడనున్నారు. దీనికోసం ఇతర రాష్ట్రాల్లో సీఎస్ఆర్ నిధుల సమీకరణకు అనుసరిస్తున్న విధానాలను అధ్యయనం చేయనున్నారు.

# యూపీలో పాక్ ప్రేరేపిత ఉగ్ర ముఠా గుట్టురట్టు

### రైల్వేలే లక్ష్యంగా విధ్వంసానికి కుట్ర




న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): భారతదేశంలో భయోత్పాతాన్ని సృష్టించేందుకు పాకిస్తాన్ హ్యాండ్లర్ల కనుసన్నల్లో పనిచేస్తున్న ఒక ప్రమాదకరమైన ముఠాను ఉత్తరప్రదేశ్ ఏటీఎస్ అధికారులు అరెస్ట్ చేశారు. రైల్వే సిగ్నల్ బాక్సులు, గ్యాస్ సిలిండర్ల లారీలు, కీలక ప్రభుత్వ సంస్థలను లక్ష్యంగా చేసుకుని దాడులకు ప్లాన్ చేస్తున్న ఈ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు.

# 'పోలీసు మామలు' పేరిట వాట్సాప్ గ్రూప్

### వీడియోతో షాకింగ్ ఎంట్రీ ఇచ్చిన ఎస్సై




న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సోషల్ మీడియాను ఈరోజుల్లో కుర్రాళ్లు చిత్రవిచిత్రంగా వాడేస్తున్నారు. మంచి, చెడు అనే తేడా లేకుండా అన్నింటికి వాట్సాప్ గ్రూపులు క్రియేట్ చేస్తూ హల్‌చల్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే పెద్దపల్లి జిల్లా గోదావరి ఖనిలో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది.

# సరిహద్దులో 'తమిళ' ఎన్నికల కష్టాలు!




న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఒక పండుగ లాంటివి. కానీ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో నివసించే ప్రజలకు మాత్రం ఈ ఎన్నికల కాలం ఒక 'ఉక్కుపాదం'లా మారింది. తమిళనాడులో ఎన్నికల నగారా మోగడంతో అమలులోకి వచ్చిన ఎన్నికల నియమావళి, సరిహద్దు గ్రామాలు, పట్టణాల్లోని సామాన్య ప్రజల నిత్య జీవితాన్ని అస్తవ్యస్తం చేస్తోంది. ఒకప్పుడు స్వేచ్ఛగా సాగిన రాకపోకలు, వ్యాపారాలు, కుటుంబ సంబంధాలు ఇప్పుడు తనిఖీలు, నిఘా నీడలో ఉక్కిరిబిక్కిరి అవుతున్నాయి.

**ఆంక్షల వలయంలో అనుబంధాలు..**

చిత్తూరు, తిరుపతి జిల్లాలకు తమిళనాడులోని వెల్లూరు, తిరువళ్లూరు జిల్లాలతో విడదీయలేని సంబంధం ఉంది. చిత్తూరు, పలమనేరు, సూళ్లూరుపేట, నగరి, పుత్తూరు, సత్యవేడు, శ్రీకాళహస్తి వంటి ప్రాంతాల ప్రజలు తమ నిత్య అవసరాల కోసం, వ్యాపారాల కోసం కృష్ణగిరి, వాణియంబాడి, వెల్లూరు, కాంచీపురం, ఆరక్కోణం వంటి తమిళనాడు పట్టణాలపై ఆధారపడుతుంటారు. ఈ ప్రాంతాల మధ్య నిత్యం వేలాది మంది ప్రయాణిస్తుంటారు. అయితే, ఎన్నికల కమిషన్ ఆదేశాలతో సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన ఫ్లయింగ్ స్క్వాడ్స్, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ 24 గంటల పాటు నిర్వహిస్తున్న తనిఖీలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయి.

**నగదు నిబంధనలు.. సామాన్యుల తిప్పలు**

ఎన్నికల నిబంధనల ప్రకారం రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకెళ్తే తప్పనిసరిగా సరైన ఆధార పత్రాలు చూపించాల్సి ఉంటుంది. ఒకవేళ బిల్లులు, బ్యాంక్ స్టేట్‌మెంట్లు లేకపోతే ఆ నగదును అధికారులు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తున్నారు. ఈ ప్రాంత ప్రజలకు బట్టలు, బంగారం కొనుగోలు చేయాలంటే చెన్నై లేదా కాంచీపురం వెళ్లడం ఆనవాయితీ.

# రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్

# అనర్హుల ఏరివేత మొదలైంది!



- ఆదాయ పన్ను దారులపై ఫోకస్
- ఆధార్-పాన్ డేటాతో గుర్తింపు
- ఖరీదైన వాహనాల వారికి షాక్
- మృతుల పేర్లపై రేషన్ పంపిణీ
- కోట్ల రూపాయల నష్టం బయటపడింది
- పేదల ముసుగులో ధనవంతులు
- బ్లాక్ మార్కెట్‌కు బియ్యం మళ్లింపు
- రేషన్ మాఫియా పెరుగుదల
- అధికారుల నిర్లక్ష్యం బయటపడింది

న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రాష్ట్రంలో ఆదాయ పన్ను చెల్లించేవారి ఆహార భద్రత కార్డులను తొలగించేందుకు కేంద్రం సిద్ధమైంది. లబ్ధిదారుల ఆధార్, పాన్‌కార్డు వివరాలను ఆదాయ పన్నుశాఖ ద్వారా సేకరించి, వారి ఆర్థిక పరిస్థితులను పరిశీలించి కార్డులను కట్ చేయనుంది. ఖరీదైన వాహనాలు కలిగివున్న వారి రేషన్ కూడాబంద్‌కానుంది. 83,545 మంది మరణించిన వారికి రేషన్‌పంపిణీ జరుగుతుండగా.. నిబంధనలకు విరుద్ధంగా రూ.135 కోట్లు ఖర్చు అవుతోంది. పీఎం కిసాన్ డేటా ఆధారంగా 52,339 మంది ఆదాయ పన్ను చెల్లిస్తున్నట్టు తేలింది. 5866 మందికి 15 ఎకరాల కంటే ఎక్కువ భూమి ఉండగా రైతు భరోసా ద్వారా ఏటా వీరికి 1.50 లక్షల ఆదాయం మించింది. రాష్ట్రంలో రేషన్‌కార్డుల సంఖ్య 1.05 కోట్లకు చేరుకోగా అందులో ఆహార భద్రత కార్డుల కింద కేంద్రం 99.36 లక్షల కార్డులు మంజూరు చేసి ఉచితంగా బియ్యం పంపిణీ చేస్తోంది. ఏటా లక్షల రూపాయలు ఐటీ చెల్లిస్తూ తాము పేదలమని చాలామంది నెలవారీగా ఉచిత బియ్యం తీసుకుంటున్నారనే గత రెండేళ్లుగా ఫిర్యాదులు అందుతున్నాయి.

**పేదల ముసుగులో..**

రేషన్‌కార్డు పొందేందుకు ఏడాదికి పట్టణాల్లో రూ.2 లక్షల ఆదాయం, గ్రామాల్లో రూ.1.50 లక్షల ఆదాయంలోపు ఉండాలనే నిబంధనలు ఉన్నాయి. కానీ అందుకు విరుద్ధంగా నెలకు లక్ష రూపాయలు ఆదాయం వచ్చే కుటుంబాలు కూడా నిరుపేదల కింద రేషన్‌కార్డులు తీసుకుంటూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారు. వీరంతా రేషన్‌బియ్యం తినకుండా బ్లాక్‌మార్కెట్‌లో అమ్ముకుంటున్నట్టు బయటపడింది. ప్రభుత్వం ఎన్ని కఠిన నిబంధనలు తీసుకొచ్చిన పీడీఎస్ రైస్‌ను దర్జాగా పక్కదారి పట్టిస్తున్నారు. ధనవంతులు ప్రభుత్వ రూల్స్‌పాటించకుండా పేద కుటుంబాల ముసుగులో నిజమైన లబ్ధిదారులకు అందాల్సిన సంక్షేమ పథకాలు, రుణాలను కాజేస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.


మిగతాది 2 లో


# పైన పండు.. లోపల పచ్చి కాయ!

### 'కెమికల్' మాయాజాలం గుట్టు రట్టు




న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): చూస్తేనే నిగనిగలాడుతూ వెంటనే తినాలనిపించేలా మామిడి పండ్లు నిజానికి విష గుళికలని తేలింది. గోషామహల్, ఆసిఫ్ నగర్ కేంద్రంగా సాగుతున్న భారీ మామిడి కల్తీ ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. వివరాల్లోకి వెళితే..

# టెక్ రంగంలో తీవ్ర కలకలం..! 'డెల్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇరాన్




న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పశ్చిమాసియా లో తీవ్ర ఉద్రక్తతల వేళ అమెరికాకు చెందిన మల్టీనేషనల్ టెక్నాలజీ కంపెనీ డెల్ పై ఇరాన్ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. డెల్ సంస్థను ఉగ్రవాద సంస్థగా అభివర్ణిస్తూ ఇరాన్ అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఇరు దేశాల మధ్య నెలకొన్న ఉద్రిక్తతల నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకుంది.

# పాక్ మంత్రి వివాదాస్పద వ్యాఖ్యలు భారత్‌పై తీవ్ర హెచ్చరికలు

న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పాకిస్థాన్ విదేశాంగ మంత్రి ఖవాజా ఆసిఫ్ భారత్‌పై మరోసారి తన నోటి దురదను ప్రదర్శించారు. పశ్చిమాసియాలో పెరుగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో భారత్‌ను ఉద్దేశించి ఆయన రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. "భవిష్యత్తులో యుద్ధం వస్తే భారత భూభాగంలోకి చొరబడి, భారతీయుల ఇళ్లల్లోకి వెళ్లి మరీ చంపేస్తాం" అంటూ ఆయన ప్రగల్భాలు పలికారు. గతేడాది జరిగిన ఘర్షణలను గుర్తు చేస్తూ, ఈసారి యుద్ధం జరిగితే అది కేవలం సరిహద్దులకే పరిమితం కాదని, భారత్ అంతర్భాగంలోకి దూసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. అయితే, గత ఏడాది భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' దెబ్బకు పాక్ విలవిలలాడిన విషయాన్ని ఆయన సౌకర్యవంతంగా మర్చిపోయారని రక్షణ రంగ నిపుణులు విమర్శిస్తున్నారు.

ఖవాజా ఆసిఫ్ వ్యాఖ్యలకు ముందే భారత రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పాకిస్థాన్‌కు గట్టి హెచ్చరిక జారీ చేశారు. పశ్చిమాసియాలో నెలకొన్న అనిశ్చితిని అడ్డు పెట్టుకుని పాక్ ఏవైనా దుశ్చర్యలకు పాల్పడాలని చూస్తే, భారత్ ఇచ్చే సమాధానం ఊహాతీతంగా ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "మా పొరుగు దేశం ఏదైనా పొరపాటు చేస్తే, మా స్పందన నిర్ణయాత్మకంగా ఉంటుంది. ఆపరేషన్ సిందూర్ ఇంకా ముగియలేదు అన్న విషయం వారు గుర్తుంచుకోవాలి" అని రాజ్‌నాథ్ సింగ్ పాక్‌కు గట్టి సందేశాన్ని పంపారు. ఏప్రిల్ 22న పహల్గాం దాడి జరిగి ఏడాది పూర్తవుతున్న తరుణంలో, పాక్ ఇలాంటి రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయడం ద్వారా తన అంతర్గత బలహీనతలను కప్పి పుచ్చుకోవాలని చూస్తోందని భారత్ భావిస్తోంది.

# ఏపీ కొత్త మ్యాప్ విడుదల 28 జిల్లాలతో రూపుదిద్దుకున్న ఆంధ్రప్రదేశ్!



న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ అమరావతి రాజధానిగా రాష్ట్ర సరికొత్త మ్యాప్ ను అధికారికంగా విడుదల చేసింది. గతంలో ఉన్న 26 జిల్లాలకు అదనంగా మార్కాపురం, పోలవరం ప్రాంతాలను కొత్త జిల్లాలుగా గుర్తిస్తూ మొత్తం 28 జిల్లాలతో కూడిన మ్యాప్‌ను రూపొందించారు. పరిపాలన సౌలభ్యం, ప్రజలకు పాలనను మరింత చేరువ చేయడం, అభివృద్ధి వికేంద్రీకరణే లక్ష్యంగా ఈ మార్పులు చోటుచేసుకున్నాయి. ప్రకాశం జిల్లా నుంచి మార్కాపురం, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల నుంచి కొన్ని ప్రాంతాలను కలిపి పోలవరం జిల్లాలుగా ఏర్పాటు చేసినట్లు ఈ మ్యాప్ ద్వారా స్పష్టమవుతోంది. రాజధాని అమరావతిని కేంద్ర బిందువుగా చూపిస్తూ రూపొందించిన ఈ మ్యాప్, రాష్ట్ర భౌగోళిక సరిహద్దుల్లో వచ్చిన మార్పులను స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ కొత్త జిల్లాల ఏర్పాటుతో ఆయా ప్రాంతాల్లో పాలన మరింత వేగవంతం కానుంది.

# టెక్ రంగంలో తీవ్ర కలకలం..!

## ' డెల్'ను ఉగ్రవాద సంస్థగా ప్రకటించిన ఇరాన్

**మొదటి పేజీ తరువాయి**

ఇరాన్ తీసుకున్న తాజా నిర్ణయంపై డెల్ యాజమాన్యం తక్షణమే స్పందించింది. తన ఉద్యోగుల భద్రతను దృష్టిలో ఉంచుకుని కంపెనీ అంతర్గత మెమో జారీ చేసింది. ఉద్యోగులెవరూ ప్రస్తుతం ఇరాన్ పర్యటనకు వెళ్లవద్దని, అక్కడ ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించింది. ఇరాన్ సంస్థలతో లేదా అక్కడి వ్యక్తులతో ఎలాంటి ప్రత్యక్ష, పరోక్ష వ్యాపార సంబంధాలు పెట్టుకోవద్దని కఠిన ఆదేశాలు జారీ చేసింది. కంపెనీ డేటా, నెట్‌వర్క్ భద్రతపై మరింత అప్రమత్తంగా ఉండాలని ఐటీ విభాగాలను ఆదేశించింది.

అమెరికా – ఇరాన్ యుద్ధం కేవలం క్షిపణులకే పరిమితం కాకుండా, ఇప్పుడు గ్లోబల్ టెక్నాలజీ, ఫైనాన్స్ సంస్థల వైపు మళ్లుతోంది. అమెరికాకు చెందిన 18 ప్రముఖ కంపెనీలే తమ టార్గెట్‌గా ఇరాన్ రెవెల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్ (ఐఆర్జీసీ) ప్రకటించింది'. ప్రముఖ ఐటీ సంస్థలు అన్నీ అమెరికా ప్రభుత్వానికి గూఢచారులుగా వ్యవహరిస్తున్నాయని ఐఆర్జీసీ తన అధికారిక టెలిగ్రామ్ ఛానల్ ద్వారా ఈ సందేశాన్ని పంపింది. మార్చిలో ఇచ్చిన హెచ్చరికలనే పునరావృతం చేస్తూ, ఈసారి నేరుగా కంపెనీల పేర్లను ప్రస్తావించినట్లుగా తెలుస్తోంది.

# కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ గన్‌మెన్, డ్రైవర్‌పై దాడి

న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ శశిథరూర్ కాన్వాయ్‌కు చెందిన డ్రైవర్, గన్‌మెన్‌పై దాడి జరిగింది. కేరళలోని వాండూర్‌లో ఉన్న తిరువల్లి వద్ద ఈ ఘటన శుక్రవారం రాత్రి జరిగింది. అయిదు మంది సభ్యుల బృందం ఆ అటాక్ చేసింది. వాండూర్ పోలీసులు ఈ ఘటన పట్ల కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ఓ వ్యక్తిని కస్టడీలోకి తీసుకున్నారు. ఎంపీ శశిథరూర్ గన్‌మెన్ కేపీ రతీశ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఫిర్యాదు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. వాండూర్‌లోని చెల్లితోడ్ వద్ద రాత్రి 7.30కి ఈ ఘటన జరిగింది. కాంగ్రెస్ నేత ఏపీ అనిల్‌కుమార్ నిర్వహిస్తున్న ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు థరూర్ వెళ్తున్నారు. అయితే చెల్లితోడ్ బ్రిడ్జ్ వద్ద రోడ్డు బ్లాక్ అయ్యింది. నిందితులు రెండు వాహనాలతో .. ఎంపీ వాహనాన్ని అడ్డుకున్నారు. అయితే ముందున్న వాహనాలను క్లియర్ చేసేందుకు ఎంపీ గన్‌మెన్ ప్రకటించారు. ఆ సమయంలో గలాట జరిగింది. గన్‌మెన్‌తో పాటు డ్రైవర్‌పై అటాక్ చేసినట్లు ఎఫ్ఐఆర్‌లో రాశారు. దాడికి పాల్పడిన వ్యక్తుల్లో శుక్రవారం రాత్రి ఒకర్ని అదుపులోకి తీసుకున్నారు.

# పుదుచ్చేరిలో విజయ్ ఎన్నికల శంఖారావం.. మాది క్లీన్ గవర్నెన్స్ స్పీచ్



న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్న క్రమంలో టీవీకే విజయ్ ఎన్నికల శంఖారావం పూరించారు. శనివారం తట్టంచావడిలో జరిగిన భారీ ఎన్నికల బహిరంగ సభలో టీవీకే అధినేత విజయ్ ప్రత్యర్థి కూటములపై విమర్శనాస్త్రాలు సంధించారు. పుదుచ్చేరి అసెంబ్లీ ఎన్నికల బరిలో టీవీకే తొలిసారిగా దిగుతోందని, ఇక్కడి ప్రజలకు మార్పు కావాలని ఆయన పిలుపునిచ్చారు. తమిళనాడులో డీఎంకే–కాంగ్రెస్ అనేది ఒక 'కన్ఫ్యూజ్డ్' (అయోమయ) కూటమి అని, పుదుచ్చేరిలోనూ అదే అయోమయం కొనసాగుతోందని ఎద్దేవా చేశారు. మరోవైపు, ప్రస్తుతం అధికారంలో ఉన్న ఎన్ఆర్ కాంగ్రెస్–బీజేపీ కూటమిని 'టైర్డ్' (అలసిపోయిన) కూటమిగా అభివర్ణిస్తూ, వారి మధ్య ఐక్యత లేదని విమర్శించారు.

కేంద్రంలోనూ, ఇక్కడ అధికారంలో ఉన్నప్పటికీ బీజేపీ–ఎన్ఆర్ కాంగ్రెస్ కూటమి పుదుచ్చేరికి ఎందుకు 'ప్రత్యేక రాష్ట్ర హోదా' కల్పించలేదని విజయ్ ప్రశ్నించారు. టీవీకే అధికారంలోకి వస్తే రాష్ట్ర హోదా సాధన కోసం 100% న్యాయపరమైన పోరాటం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ రెండు కూటములకు ఓటు వేయడం వల్ల ప్రయోజనం లేదని, పుదుచ్చేరికి మంచి పాలన అవసరమని ఆయన పేర్కొన్నారు. తమిళనాడులో టీవీకే జెండా ఎగురవేయడం ఖాయమని, అదే తరహాలో పుదుచ్చేరిలోనూ తన పార్టీ పాలన రావాలని, ప్రజలు 'విజిల్' గుర్తుకు ఓటేసి 'వన్ ఫింగర్ రివల్యూషన్' తీసుకురావాలని విజయ్ పిలుపునిచ్చారు.

# 'పోలీసు మామలు' పేరిట వాట్సాప్ గ్రూప్.. వీడియోతో షాకింగ్ ఎంట్రీ ఇచ్చిన ఎస్సై

**మొదటి పేజీ తరువాయి**

కుర్రాళ్లు చేసిన పనికి.. సాధారణ ప్రజలు 'ఎంతకు తెగించార్రా మీరు!' అంటూ నోళ్లు వెళ్లబెడుతున్నారు. వివరాల్లోకి వెళితే.. రోడ్లపై పోలీసుల తనిఖీల నుంచి తప్పించుకోవడానికి కొందరు యువకులు వేసిన మాస్టర్ ప్లాన్ రివర్స్ అయింది. వినూత్నంగా 1,024 మందితో వాట్సాప్ గ్రూప్ క్రియేట్ చేసి పోలీసులకు చిక్కకుండా తిరగాలనుకున్న వారి ఆశలపై స్థానిక ఎస్ఐ నీళ్లు చల్లారు. స్వయంగా ఆ గ్రూపులోకి ఎంట్రీ ఇచ్చి వణుకు పుట్టించారు.

అసలు ఏంటీ 'పోలీస్ మామల స్క్వాడ్'?

గోదావరిఖనిలో పోలీసులు ఎక్కడ తనిఖీలు చేస్తున్నారు.. ఎక్కడ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తున్నారు? అనే విషయాలను ఎప్పటికప్పుడు షేర్ చేసుకోవడానికి కొందరు యువకులు 'పోలీస్ మామల స్క్వాడ్' పేరిట ఒక వాట్సాప్ గ్రూప్‌ను క్రియేట్ చేసి నడుపుతున్నారు. పోలీసులు ఒక చోట తనిఖీలు చేస్తుంటే, ఆ రూటులో వెళ్లకుండా గ్రూపులో మెసేజ్ ఇచ్చి అందరినీ అప్రమత్తం చేయడం వీరి పని. అయితే, ఇటీవల నిర్వహించిన డ్రంకెన్ డ్రైవ్‌లో ఒక వ్యక్తి పోలీసులకు పట్టుబడ్డాడు. అనుమానం వచ్చి పోలీసులు అతని ఫోన్ చెక్ చేయగా, ఈ వింత వాట్సాప్ గ్రూప్ బయటపడింది. గ్రూపులోని మెసేజ్‌లు చూసి పోలీసులు అవాక్కయ్యారు. విషయం తెలుసుకున్న ఎస్సై ఏమాత్రం ఆలస్యం చేయకుండా సదరు యువకుడి ఫోన్ ద్వారానే ఆ గ్రూపులోకి జాయిన్ అయ్యారు. వెంటనే ఓ వీడియో సందేశాన్ని గ్రూపులో పోస్ట్ చేశారు

'ఏం మామలూ.. బాగున్నారా? మీ నంబర్లన్నీ నా దగ్గర సేవ్ అయి ఉన్నాయి. గ్రూపులో ఉన్న ప్రతి ఒక్కరినీ త్వరలోనే పిలిపించి కౌన్సెలింగ్ ఇస్తాను. అప్పటి వరకు ఎంజాయ్ చేయండి!' అంటూ స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. అయితే, ఎస్సై వీడియో చూడగానే గ్రూపులోని సభ్యులంతా ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఆయన ఇచ్చిన ఈ రిప్లై ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది.

# కార్పొరేట్ సంస్థలకు రేవంత్ సర్కార్ వార్నింగ్!

**మొదటి పేజీ తరువాయి**

దాతలకు సన్మానం.. ప్రత్యేక సెల్: కొత్త సీఎస్ఆర్ పాలసీలో కార్పొరేట్ సంస్థలను ఆకర్షించే విధానాలను అనుసరించాలని ప్రభుత్వం భావిస్తున్నది. సీఎస్ఆర్ నిధులతో రాష్ట్రంలో అభివృద్ధి, ఇతర కార్యక్రమాలను చేపట్టే కార్పొరేట్ సంస్థలను ప్రభుత్వం తరఫున సన్మానించాలని, అభినందించాలని నిర్ణయించింది. రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో భాగంగా ఈ అభినందన ఉత్సవానికి ఏర్పాట్లు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. అంతేకాకుండా నిధుల కోసం ప్రత్యేకంగా సీఎస్ఆర్ సెల్, ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. రాష్ట్రంలోని కార్పొరేట్ కంపెనీలు సీఎస్ఆర్ ఫండ్స్‌తో చేపడుతున్న కార్యక్రమాలు, ప్రభుత్వ విభాగాల్లో అందుబాటులో ఉన్న ప్రాజెక్టులు, సీఎస్ఆర్ ద్వారా చేపట్టేందుకు వీలున్న కార్యక్రమాల వివరాలను సమన్వయం చేసే బాధ్యతలను రాష్ట్రస్థాయి సెల్ నిర్వర్తిస్తుంది. అంతేకాకుండా ప్రభుత్వానికి, కార్పొరేట్ సంస్థలకు అనుసంధానంగా ఉండేలా ప్రత్యేకంగా సీఎస్ఆర్ పోర్టల్ రూపొందించనున్నారు. కార్పొరేట్ సంస్థలు సీఎస్ఆర్ విరాళాలను ఇచ్చేందుకు, వివిధ విభాగాల పరిధిలో చేపట్టేందుకు వీలున్న ప్రాజెక్టుల వివరాలన్నీ ఈ పోర్టల్‌లో పొందుపరుస్తారు. కార్పొరేట్ సంస్థలు ప్రభుత్వాన్ని సంప్రదించేందుకు, తమకు అనువైన ప్రాజెక్టులను ఎంచుకునేందుకు వీలుగా ఈ పోర్టల్ ఆకర్షణీయంగా తయారు చేయనున్నారు.

# సరిహద్దులో 'తమిళ' ఎన్నికల కష్టాలు!

**మొదటి పేజీ తరువాయి**

పెళ్లిళ్ల సీజన్ కావడంతో నగదు తీసుకువెళ్తున్న వారు అధికారుల తనిఖీలకు భయపడి ప్రయాణాలను వాయిదా వేసుకుంటున్నారు. ఇప్పటివరకు సరిహద్దుల్లో సుమారు రూ. 2.34 కోట్లకు పైగా నగదును అధికారులు సీజ్ చేసినట్లు సమాచారం. రోజుకు సగటున 15 నుంచి 20 కేసులు నమోదవుతుండటం ఇక్కడి పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ సొంత అవసరాల కోసం తీసుకెళ్లే డబ్బుకు కూడా వివరణ ఇచ్చుకోలేక సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారు.

బ్యాంకింగ్ లావాదేవీలపై నిఘా..

కేవలం రోడ్లపై తనిఖీలే కాకుండా, సరిహద్దు ప్రాంతాల్లోని బ్యాంక్ లావాదేవీలపై కూడా అధికారులు నిశితంగా నిఘా ఉంచారు. ఏటీఎంల నుంచి భారీగా నగదు ఉపసంహరించిన, అకౌంట్లలో పెద్ద మొత్తంలో డిపాజిట్ చేసినా విచారణలు ఎదుర్కోవాల్సి వస్తోంది. నగదుతో పాటు బంగారం, మద్యం, వెండి, గిఫ్ట్ ప్యాకెట్ల వంటి వాటిపై కూడా డేగ కన్ను ఉంది. నగదు ఒకసారి సీజ్ అయితే, దానిని తిరిగి పొందడానికి ఎన్నికలు ముగిసే వరకు వేచి చూడాల్సి రావడం, కోర్టుల చుట్టూ తిరగాల్సి రావడం మధ్యతరగతి వర్గాలకు పెద్ద భారంగా మారింది.

రెండు రాష్ట్రాల ఓటర్ల పరిస్థితి విచిత్రం..

సరిహద్దుల్లో మరో విచిత్రమైన పరిస్థితి ఉంది. ఒక రాష్ట్రంలో ఆధార్ కార్డ్ ఉండి, మరో రాష్ట్రంలో ఓటు హక్కు కలిగిన వారు వేల సంఖ్యలో ఉన్నారు. గతంలో మధ్యవర్తుల ద్వారా డబ్బులు పంపిణీ చేసి ఓట్లను ప్రభావితం చేసే ఘటనలు జరిగేవి. దీన్ని అరికట్టేందుకు ఈసారి తనిఖీలు ముమ్మరం చేశారు. ఇదిలా ఉండగా, నిత్య అవసరాలైన ఇసుక, పెట్రోలు, డీజిల్ వంటి వాటి కోసం సరిహద్దు దాటే వారు కూడా గంటల తరబడి తనిఖీ కేంద్రాల వద్ద వేచి చూడాల్సి వస్తోంది.

జాగ్రత్తలు తప్పనిసరి..

ప్రజలు అనవసర ఇబ్బందులకు గురికాకుండా ఉండాలని అధికారులు పలు సూచనలు చేస్తున్నారు. వ్యాపారులు, రైతులు, కాంట్రాక్టర్లు తమ లావాదేవీలకు సంబంధించిన బిల్లులను, బ్యాంక్ పత్రాలను సిద్ధంగా ఉంచుకోవాలి. వీలైనంత వరకు పెద్ద మొత్తంలో నగదు తీసుకెళ్లకుండా ఆన్‌లైన్ లావాదేవీలను ప్రోత్సహించాలని కోరుతున్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ తనిఖీలకు సహకరిస్తే త్వరగా ప్రయాణం సాగుతుందని, అనుమానాస్పద వస్తువులు, మద్యం రవాణాకు దూరంగా ఉండాలని హెచ్చరిస్తున్నారు. ఎన్నికల పారదర్శకత కోసం ఆంక్షలు అవసరమే అయినప్పటికీ, సామాన్య ప్రజల నిత్య జీవితం, అత్యవసర వైద్య సేవలు, శుభకార్యాలకు వెళ్లే వారి పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అధికారులు కొంత మానవీయ కోణంలో వ్యవహరించాలని సరిహద్దు వాసులు కోరుతున్నారు. ఈ అసాధారణ పరిస్థితుల వల్ల అటు వ్యాపారాలు దెబ్బతినడమే కాకుండా, ప్రజల్లో ఒక రకమైన అభద్రతా భావం నెలకొంది. ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ఈ 'సరిహద్దు కష్టాలు' తప్పేలా లేవు.

# రేషన్ కార్డుదారులకు బిగ్ అలర్ట్ అనర్హుల ఏరివేత మొదలైంది!

**మొదటి పేజీ తరువాయి**

రేషన్ మాఫియా: తెలంగాణలో రేషన్ కార్డు కలిగివున్న దాదాపు 8 లక్షలకుపైగా కుటుంబాలకు ఏటా రూ.25 లక్షల ఆదాయం ఉన్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వీరిపై స్థానికంగా ఉండే విపక్ష పార్టీల నేతలు ఫిర్యాదులు చేశారు. వీరంతా ఏటా దాదాపుగా 1.50 లక్షల మెట్రిక్ టన్నుల ఉచిత బియ్యం తీసుకుని రేషన్ మాఫియాకు ఇస్తున్నట్టు వెలుగులోకి వచ్చింది. ఇంతటితో ఆగకుండా ఆయా సంక్షేమ శాఖలో పలు పథకాలు పొందడంతో పాటు, పిల్లల చదువుల కోసం రుణం తీసుకున్నారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని వినియోగించుకోవడంలో ముందు వరుసలో ఉన్నారు. రేషన్ బియ్యంతో వచ్చే ఆదాయంతో పాటు ప్రభుత్వ పథకాలు అప్పన్నంగా పొందినట్లు ఆరోపణలున్నాయి.

అధికారుల నిర్లక్ష్యం: బీఆర్ఎస్ పాలనలో అడ్డగోలుగా కార్డులు మంజూరు చేశారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో కూడా కోటీశ్వరులు రేషన్ కార్డులను దర్జాగా పొందారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నవారి ఇంటింటికి వెళ్లి పరిశీలన చేసిన మండలంలోని అధికారులు ముడుపులు ముట్టగానే చేతులు దులుపుకున్నట్లు తేలింది. ఇటీవలే కేంద్ర ఆహార, పంపిణీ శాఖ సహాయ మంత్రి పార్లమెంటులో తెలంగాణ రాష్ట్రంలో 1.40 లక్షల రేషన్ కార్డులను తొలగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు ప్రకటించారు. కేంద్రం గుర్తించిన జాబితాను ఇప్పటికే తెలంగాణ పౌరసరఫరాల శాఖకు పంపినట్లు తెలిపింది. నిబంధనలకు విరుద్ధంగా కార్డులు పొందిన వారికి నోటీసులు జారీ చేసి, ఎందుకు తొలగిస్తున్నారో కూడా వివరించాలని పేర్కొంది. దీంతో జిల్లా పౌరసరఫరాల అధికారులు ఆ దిశగానే చర్యలకు సిద్ధమవుతున్నారు.

# యూపీలో పాక్ ప్రేరేపిత ఉగ్ర ముఠా గుట్టురట్టు రైల్వేలే లక్ష్యంగా విధ్వంసానికి కుట్ర

**మొదటి పేజీ తరువాయి**

మీరట్‌కు చెందిన సాకిబ్ అలియాస్ 'డెవిల్' అనే వ్యక్తి ఈ ముఠాకు ప్రధాన సూత్రధారిగా వ్యవహరిస్తున్నట్లు అధికారులు వెల్లడించారు. వీరిని ఏప్రిల్ 2న లక్నోలో అదుపులోకి తీసుకున్నారు.

దర్యాప్తులో తేలిన దిగ్భ్రాంతికర నిజాలు

సాకిబ్ సోషల్ మీడియా వేదికలైన టెలిగ్రామ్, సిగ్నల్, ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్‌కు చెందిన హ్యాండ్లర్లతో నిరంతరం టచ్‌లో ఉన్నట్లు ఏటీఎస్ గుర్తించింది. వీరి ఆదేశాల మేరకు దేశంలోని ప్రముఖ సంస్థలు, రాజకీయ నాయకుల కదలికలపై నిఘా ఉంచి, ఆ సమాచారాన్ని విదేశీ ముఠాలకు చేరవేస్తున్నాడు. సాకిబ్ తన అనుచరులైన వికాస్ గహ్లోవత్, లోకేష్ అలియాస్ పాప్లా, అర్బాబ్‌లను సోషల్ మీడియా ద్వారానే ముఠాలో చేర్చుకున్నాడు. వీరిని రెచ్చగొట్టి మతపరమైన విద్వేషాలు సృష్టించేలా హ్యాండ్లర్లు శిక్షణ ఇచ్చినట్లు పోలీసులు గుర్తించారు.

క్యూఆర్ కోడ్ ద్వారా పేమెంట్స్..

ఈ ముఠా సభ్యులు గజియాబాద్, అలీఘర్, లక్నో వంటి నగరాల్లో చిన్నపాటి దహనకాండలు సృష్టించి, ఆ వీడియోలను పాకిస్థాన్ హ్యాండ్లర్లకు పంపేవారు. దీనికి ప్రతిఫలంగా వారు క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు స్వీకరించే వారని పోలీసులు తెలిపారు. ఏప్రిల్ 2న లక్నో రైల్వే స్టేషన్ సమీపంలో రైల్వే సిగ్నలింగ్ వ్యవస్థను పేల్చి వేసేందుకు ఈ ముఠా భారీ స్కెచ్ వేసింది. అయితే పక్కా సమాచారంతో రంగంలోకి దిగిన ఏటీఎస్ బృందం, ఈ దారుణం జరగకముందే నిందితులను అదుపులోకి తీసుకుంది. వీరి నుంచి 7 మొబైల్ ఫోన్లు, 24 రెచ్చగొట్టే కరపత్రాలు, ఆధార్ కార్డులు, మండే స్వభావం గల ద్రవాలను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

# నీ కూతుర్ని పంపించు.. మహిళా ఖైదీతో ఏఎస్ఐ నీచపు బేరం

న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సమాజంలో నేరాలు అరికట్టి న్యాయాన్ని నిలబెట్టాల్సిన ఓ పోలీసు నీచ బుద్ధిని ప్రదర్శించాడు. యావత్ సభ్యసమాజమే తలదించుకునేలా మహిళా ఖైదీపట్ల తన పాటు బుద్ధిని ప్రదర్శించాడు. మహారాష్ట్రలోని అకోలా పోలీస్ స్టేషన్?లో ఈ ఘటన జరిగింది. దాదాపు రూ. 80 లక్షల ఆర్థిక మోసం కేసులో ఒక మహిళను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరంఆమెను సివిల్ లైన్స్ పోలీస్ స్టేషన్ లాకప్‌లో ఉంచారు. మంగళవారం విధుల్లో ఉన్న ఏఎస్ఐ రాజేష్ జాదవ్ ఆ మహిళా ఖైదీ వద్దకు వెళ్లి నీచంగా వ్యవహరించాడు. అంతటితో ఆగకుండా నువ్వు చాలా అందంగా ఉన్నావు, నీ కూతురు కూడా కచ్చితంగా అందంగానే ఉంటుంది. నీ కుతుర్ని నా దగ్గరికి పంపించు, అందుకు బదులుగా నీకు రూ.10,000 ఇస్తానంటూ ప్రతిపాదన చేశాడు.

అతడి మాటలకు ఖంగుతిన్న సదరు మహిళ ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లింది. ఈ ఘటనపై ఉన్నతాధికారులు సీరియస్ అయ్యారు. బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా జిల్లా ఎస్పీ అర్చిత్ చందక్ సదరు అధికారిని తక్షణమే విధుల్లోంచి తొలగిస్తూ (సస్పెండ్) ఉత్తర్వులు జారీ చేశారు. పోలీస్ స్టేషన్ లోనే ఇలాంటి అకృత్యాలకు సిబ్బంది పాల్పడటం తీవ్ర చర్చనీయాంశమైంది.

# నాకు టికెట్ నిరాకరించలేదు..నేనే తప్పుకున్నాను

న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్):తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల బరిలో బీజేపీ ఫైర్ బ్రాండ్ నేత కె. అన్నామలై పేరు లేకపోవడంపై వస్తున్న ఊహాగానాలకు ఆయన స్వయంగా తెరదించారు. శనివారం చెన్నైలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తాను ఈ ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఇప్పటికే పార్టీ హైకమాండ్‌కు స్పష్టం చేసినట్లు వెల్లడించారు. తాను ఏ నియోజకవర్గం నుండి కూడా పోటీ చేయబోనని ఇప్పటికే పార్టీ కోర్ కమిటీకి లిఖితపూర్వక లేఖ ఇచ్చానని, అందుకే తన పేరు అభ్యర్థుల జాబితాలో లేదని ఆయన స్పష్టం చేశారు. అలాగే తాను ఒక నియోజకవర్గానికే పరిమితం కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీయే అభ్యర్థుల విజయం కోసం పని చేయాలని నిర్ణయించుకున్నట్లు తెలిపారు.

అలాగే తన నిర్ణయాన్ని గౌరవించినందుకు బీజేపీ అగ్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. తనకు టికెట్ నిరాకరించారనే వార్తల్లో ఏమాత్రం నిజం లేదని, ఇది కేవలం తన వ్యక్తిగత నిర్ణయమేనని అన్నామలై స్పష్టతనిచ్చారు. ఇదిలా ఉంటే బీజేపీ విడుదల చేసిన 27 మంది అభ్యర్థుల జాబితాలో అన్నామలై పేరు లేకపోవడం చర్చనీయాంశంగా మారింది. ఏప్రిల్ 23న జరగబోయే ఈ ఎన్నికల్లో కేంద్ర మంత్రి ఎల్. మురుగన్ (అవినాశి), తమిళిసై సౌందరరాజన్ (మైలాపూర్) వంటి కీలక నేతలు బరిలో ఉన్నప్పటికీ, అన్నామలై కేవలం పార్టీ కార్యకర్తగా క్షేత్రస్థాయిలో ప్రచార బాధ్యతలను భుజాన వేసుకున్నారు. ఎన్డీయే కూటమిని

# పైన పండు.. లోపల పచ్చి కాయ!..'కెమికల్' మాయాజాలం గుట్టు రట్టు

**మొదటి పేజీ తరువాయి**

విశ్వసనాయ సమాచారం మేరకు గోషామహల్, ఆసిఫ్ నగర్ పరిధిలోని కొన్ని పండ్ల నిల్వ చేసే గోదాములపై పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు. అక్కడ సహజంగా పండాల్సిన మామిడి కాయలను రసాయనాలతో బలవంతంగా పండిస్తున్నట్లు గుర్తించారు. ఆరోగ్యానికి ఎంతో ప్రమాదకరమైన ఎథిలిన్స్యాకెట్లను మామిడి కాయల మధ్య ఉంచి, అవి వేగంగా రంగు మారేలా చేస్తున్నారు. అయితే, ఈ రసాయనాల ప్రభావంతో పచ్చి కాయలు కూడా కేవలం గంటల వ్యవధిలో పసుపు పచ్చని రంగులోకి మారిపోతాయి. బయటకి పండులా కనిపించినా, లోపల మాత్రం అవి పచ్చిగానే ఉంటాయి.

కల్తీ మామిడిని గుర్తించడం ఎలా?

రసాయనాలతో పండిన పండ్లు మొత్తం ఏకరీతిగా పసుపు రంగులో ఉంటాయి. సహజంగా పండిన పండ్లలో అక్కడక్కడా ఆకుపచ్చని ఛాయలు ఉంటాయి. కట్ చేసి తిన్నప్పుడు పండు తీపిగా కాకుండా, పచ్చికాయలా పుల్లగా లేదా చప్పగా ఉంటుంది. కెమికల్ పండ్లు త్వరగా కుళ్లిపోతాయి లేదా లోపల నల్లగా మారుతాయి. వీటిని ఎక్కువ కాలం నిల్వ ఉంచడానికి కూడా వేరే రసాయనాలను వాడుతున్నట్లుగా పోలీసులు గుర్తించారు. ఇలాంటి రసాయనాలతో పండిన మామిడి పండ్లు తినడం వల్ల వాంతులు, విరేచనాలు, గ్యాస్ట్రిక్ సమస్యలతో పాటు దీర్ఘకాలంలో క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు.

# పదో తరగతి విద్యార్థులకు తీపికబురు 7 మార్కులు కలపాలని బోర్డు నిర్ణయం

న్యూస్ డెస్క్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ఇటీవల పదో తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులకు తీపి కబురు చెప్పింది. ప్రశ్నపత్రాల్లో దొర్లిన కొన్ని సాంకేతిక పొరపాట్లు, సందిగ్ధంగా ఉన్న ప్రశ్నల కారణంగా విద్యార్థులు నష్టపోకూడదని భావించిన ఎస్ఎస్‌సీ బోర్డు, అదనపు మార్కులు కలపాలని నిర్ణయించింది.

ప్రశ్నలు స్పష్టంగా లేని చోట వాటిని అటెంప్ట్ చేసిన విద్యార్థులకు మార్కులు లభించనున్నాయి. హిందీ సబ్జెక్టులో సందిగ్ధంగా ఉన్న ప్రశ్నల కారణంగా 2 మార్కులు, ఇంగ్లీష్ సబ్జెక్టులో తలెత్తిన లోపాల వల్ల ఏకంగా 5 మార్కులు అదనంగా కలపాలని బోర్డు నిపుణుల కమిటీ నివేదిక ఇచ్చింది. మొత్తంగా ఈ రెండు సబ్జెక్టుల ద్వారా విద్యార్థులకు 7 మార్కుల వరకు లబ్ధి చేకూరనుంది. ఇది విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెరగడానికి, మెరుగైన గ్రేడింగ్ సాధించడానికి ఎంతో దోహదపడనుంది.

మరో మూడు ప్రశ్నల్లో కూడా తప్పులు ఉన్నాయని, వాటికి కూడా మార్కులు కలపాలని కొందరు తల్లిదండ్రులు బోర్డును కోరారు. అయితే, దీనిపై బోర్డు వర్గాలు స్పందిస్తూ.. ఆ మూడు ప్రశ్నల్లో ఎలాంటి పొరపాట్లు లేవని స్పష్టం చేశాయి. విద్యార్థి యొక్క సామర్థ్యాన్ని, సబ్జెక్టుపై ఉన్న పట్టును పరీక్షించేందుకు ప్రశ్నలను వివిధ కోణాల్లో అడగడం పరీక్షా విధానంలో భాగమేనని వివరించాయి. 7 మార్కులు అదనంగా కలపడంపై ఇప్పటికే డీఈవోలకు మార్గదర్శకాలు అందాయి. ప్రిన్సిపల్ వాల్యుయేషన్ సూచనలను అనుసరించి, జవాబు పత్రాలు మూల్యాంకనం చేసే ఉపాధ్యాయులకు ఈ అదనపు మార్కులపై బోర్డు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

## శ్రీ పెద్దమ్మ - పెద్దరాజుల కళ్యాణం మహోత్సవం

### ఇబ్రహీంపూర్ ముదిరాజ్ కులస్థుల ఆధ్వర్యంలో ఘనంగా పెద్దమ్మ తల్లి బోనాలు.!!



సిద్దిపేట ( క్రాంతి న్యూస్) నారాయణరావుపేట మండల పరిధి ఇబ్రహీంపూర్ గ్రామంలో ముదిరాజ్ కులస్థుల ఆరాధ్య దైవమైన శ్రీ పెద్దమ్మ – పెద్ద రాజుల కళ్యాణ మహోత్సవం భక్తుల జయధ్వనాల మధ్య అత్యంత వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా ముదిరాజ్ కులస్థుల పెద్దమ్మ తల్లికి డప్పు, చప్పుళ్ళ నడుమ బోనాలు, శివసత్తులు పునకాల తో అమ్మవారి ఆలయానికి చేరుకొని మొక్కులు సమర్పించారు. కులస్తులు మాట్లాడుతూ పెద్దమ్మ తల్లి పండుగ ఎలాంటి ఆటంకాలు లేకుండా ఘనంగా జరిగింది. పెద్దమ్మ తల్లికి బోనాలు సమర్పించడం మా తాత, తండ్రుల నుంచి అనవాయితీగా వస్తుందని అన్నారు. అలాగే ఈ సంవత్సరం వర్షాలు సమృద్ధిగా పడి ప్రజలందరూ పాడిపంటలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కులస్థుల, కులబంధువులు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## షబ్బాష్.. మోయిజ్..!

### జాతీయ స్థాయి షూటింగ్ బాల్ సీరీస్‌కు సిద్ధం ఇండియా తరుపున నేపాల్ టోర్నమెంట్‌కు ఎంపిక



తాండూరు, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): తాండూరుకు చెందిన మోయిజ్ అనే యువకుడు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు.షూటింగ్ బాల్ పోటీలో సత్తా చాటిన మోయిజ్ జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో ఇండియా తరుపున పోటికి సిద్ధమయ్యాడు. ఈనెల 7, 9వ తేదిలలో నేపాల్‌లోని ఖాట్మండులో జరిగే షూటింగ్ బాల్ సీరీస్-2026 పోటీలలో భారత దేశం నుంచి పాల్గొంటున్నాడు. తాండూరు పట్టణం ఇందిరానగర్‌కు చెందిన మోయిజ్ తండ్రి లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. పేదరికంలో ఉండి ఇంటర్ పూర్తి చేసిన మోయిజ్ లాబ్ టెక్నీషియన్‌గా కూడా పనిచేస్తున్నాడు. షూటింగ్ బాల్ క్రీడల్లో ప్రావిణ్యం పొంది అంచలంచెలుగా ఎదుగుతు భారత దేశం తరుపున జాతీయ స్తాయి పోటీలో పాల్గొంటున్న మోయిజ్‌ను షబ్బాష్.. అంటూ అభినందిస్తున్నారు. జాతీయ స్థాయి పోటీలో కూడా సత్తా చాటాలని ప్రోత్సహిస్తున్నారు. తాండూరుకు చెందిన రాము శిక్షణలో మోయిజ్ రాణిస్తున్నాడు.

## కుత్బుల్లాపూర్‌లో దైవ మహిమకరంగా 'రన్ ఫర్ జీసస్'

### సూరారం భీమా గార్డెన్ నుండి ఐ.డి.పి.ఎల్ వరకు సాగిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం

### వందలాది మంది సేవకులు, యవ్వనస్థుల ఉత్సాహవంతులైన భాగస్వామ్యం





కుత్బుల్లాపూర్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): 'రన్ ఫర్ జీసస్' కార్యక్రమం అత్యంత వైభవంగా, ఆధ్యాత్మిక వాతావరణంలో జరిగింది. సూరారంలోని భీమా గార్డెన్ (భీమా గార్డెన్ ) నుండి ప్రారంభమై, ఐ.డి.పి.ఎల్ ఎల్.ఎస్ ఫంక్షన్ హాల్ వరకు కొనసాగింది. దైవ మహిమకరంగా జరిగిన ఈ కార్యక్రమంలో వందలాది మంది విశ్వాసులు, సేవకులు యవ్వనస్థులు పాల్గొని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో (పి సి ఎం డబ్ల్యూ ఏ క్యూ సి) కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు పి సి ఎం డబ్ల్యూ ఏ క్యూ సి అధ్యక్షులు రెవరెండ్ చిట్టిబాబు, జనరల్ సెక్రెటరీ రెవరెండ్ సైమన్ రాజు, వైస్ ప్రెసిడెంట్ రెవరెండ్ ఏ.ఎస్. పాల్, ట్రెజరర్ రెవరెండ్ గణేష్ థామస్, కమిటీ సభ్యులు రెవరెండ్ వీరయ్య, రెవరెండ్ సంజీవ్ కుమార్ . రెవరెండ్ రామయ్య పాల్, వీరితో పాటు పలువురు స్థానిక నాయకులు పాల్గొని ఈ కార్యక్రమ ప్రాముఖ్యతను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మజ్జిగ పంపిణీ పాల్గొన్న వారందరికీ సూరారం నుండి రెవరెండ్ కంచెర్ల మోసెస్, స్వయంగా మజ్జిగ సౌకర్యాన్ని ఏర్పాటు చేసి తమ ఉదారతను చాటుకున్నారు. ఈ కార్యక్రమాన్ని పి సి ఎం డబ్ల్యూ ఏ క్యు సి, వారు తమ స్వంత ఖర్చుతో నిర్వహించగా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల నాయకులు ప్రతినిధులు పూర్తి సహకారాన్ని అందించారు. పోలీస్ శాఖ సహకారం కార్యక్రమం ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రశాంతంగా సాగేందుకు సహకరించిన పోలీస్ అధికారులకు నిర్వాహకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## జనహితమే - కమల వికాసం!

### బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు దాసి నాగరాజు



కుత్బుల్లాపూర్ , 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సబ్కా సాత్, సబ్కా వికాస్, సబ్కా విశ్వాస్, సబ్కా ప్రయాస్. ప్రధాని నరేంద్ర మోడీ యొక్క ఈ నినాదాలు దేశంలో ప్రతి బిజెపి కార్యకర్త అణువణువునా అన్వయించుకుని బిజెపి ఎదుగుదలకి, ప్రజా సంక్షేమానికి సోపానాలుగా మారాయి. 18 కోట్ల పార్టీ సభ్యత్వలతో ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా బిజెపిని నిలిపాయి. ఏప్రిల్ 6,భారతీయ జనతా పార్టీ ఆవిర్భావ దినోత్సవం. సందర్భంగా. పార్టీ చరిత్రను ఒక్కసారి నెమరు వేసుకుందాం! ప్రపంచ రాజకీయ చరిత్రలో ప్రముఖ స్థానాన్ని సంపాదించిన పార్టీగా భారతీయ జనతా పార్టీ (బీజేపీ) నిలిచింది. ఈ పార్టీ యొక్క చరిత్ర, సిద్ధాంతాలు, వికాసం గురించి వివరణాత్మకంగా పరిశీలిద్దాం! బిజెపి ఆవిర్భావం (ఫార్మషన్ ) బిజెపి పుట్టుకకు మూలం భారతీయ జనసంఘ్ (భారతీయ జన సంఘ్ ). దీనిని 1951లో డాక్టర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీ స్థాపించారు. ఈ పార్టీ హిందుత్వ సిద్ధాంతాన్ని ఆధారంగా చేసుకుని దేశంలో జాతీయ, సంస్కృతికవాదాన్ని ప్రోత్సహించింది. 1952 లో 3 సీట్లు నుంచి 1967 వరకు గణనీయంగా పెంచుకుని 21 కు ఎదిగింది. జనసంఘ్ పార్టీ ఎదుగుదలలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ కృషి స్లాఘనీయం.

నాటి కాంగ్రెస్ ప్రధాని ఇందిరా గాంధీ, నియంతృత్వ పోకడలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి 1975లో దేశంలో ఎమర్జెన్సీని విధించింది. 1977లో ఎమర్జెన్సీ తర్వాత జరిగిన ఎన్నికల్లో జనసంఘ్, ఇతర పార్టీలతో కలిసి జనతా పార్టీలో విలీనమైంది. కానీ జన సంఘ్ నాయకుల ద్వంద్వ సభ్యత్వాన్ని జనతా పార్టీ నాయకులు విభేదించడం వల్ల జనతా పార్టీని వీడి బయటికి వచ్చారు. బిజెపి స్థాపన ఏప్రిల్ 6 (1980) 1980లో జనతా పార్టీ విభజన తర్వాత, అటల్ బిహారీ వాజ్‌పేయి లాల్ కృష్ణ అద్వాణి నేతృత్వంలో భారతీయ జనతా పార్టీ స్థాపించబడింది. హిందుత్వం, జాతీయత, సాంస్కృతిక విలువలను ప్రధానంగా తీసుకుంది. ప్రారంభ దశ (1980–1990) ఈ కాలంలో బిజెపి పెద్దగా విజయాలు సాధించ లేకపోయింది. 1984 లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కేవలం 2 సీట్లు మాత్రమే గెలుచుకుంది.1989 లో 85 సీట్లు, 1991 లో 120 సీట్లు, 1996 లో 161 సీట్లు, 1998 లో 182 సీట్లు, 1999 లో 182 సీట్లు, 2004 లో 138 సీట్లు గెలిచి పార్టీ తన బలమైన సిద్ధాంత పునాది వేసుకుంది. ఎదుగుదల దశ (1990--2000) 1990లలో లాల్ కృష్ణ అద్వానీ చేపట్టిన రథయాత్ర బిజెపికి పెద్ద మైలురాయి అయింది. ఈ ఉద్యమం రామ జన్మభూమి అంశాన్ని దేశవ్యాప్తంగా చర్చకు తెచ్చింది. 1996లో బిజెపి మొదటిసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయితే అది తక్కువకాలమే కొనసాగింది. 1998--2004 మధ్య అటల్ బిహారీ వాజ్‌పేయి నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడి దేశాన్ని పాలించింది. ఈ కాలంలో ముఖ్యమైన నిర్ణయాలు: పోఖ్రాన్ అణు పరీక్షలు (1998) గోల్డెన్ క్వాడ్రిలేటరల్ రహదారి ప్రాజెక్టె లికాం రంగంలో సంస్కరణలు. మధ్య దశ (2004–2014) 2004లో బిజెపి ఎన్నికల్లో ఓడిపోయి ప్రతిపక్షంలోకి వెళ్లింది. ఈ కాలంలో పార్టీ అంతర్గతంగా పునర్నిర్మాణం చేసుకుంది ప్రజల్లో తిరిగి స్థిరపడటానికి ప్రయత్నించింది. ఆధునిక దశ (2014 తర్వాత) అప్పటివరకు గుజరాత్ ముఖ్యమంత్రిగా మూడుసార్లు పనిచేసిన నరేంద్ర మోడీని 2013 సెప్టెంబర్ 13 బిజెపి పార్లమెంటరీ పార్టీ ప్రధాని అభ్యర్థిగా ప్రకటించింది.2014లో నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి 282 సీట్లతో ఘన విజయం సాధించింది. ఇది పార్టీ చరిత్రలో అత్యంత కీలక ఘట్టం.ప్రధాన కార్యక్రమాలు స్వచ్ఛ భారత్ అభియాన్మే క్ ఇన్ ఇండియా డిజిటల్ ఇండియా జన ధన్ యోజన ఉచిత రేషన్ కోవిడ్ నియంత్రణ విధానాలు సైనిక చర్యల ద్వారా భారతదేశ సైనిక శక్తిని, యుద్ధ నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడం. 2019లో కూడా మోదీ నాయకత్వంలో బిజెపి 303 సీట్ల భారీ మెజారిటీతో గెలిచింది.దేశంలో 18 రాష్ట్రాల్లో అధికారంలో ఉంది. 2024 లో ఎన్డీఏ కూటమి 293 సీట్లను గెలిచి దేశం లో మూడో సారి అధికారంలో కూర్చుంది. సిద్ధాంతాలు (ఇదేలజీ) బిజెపి ప్రధాన సిద్ధాంతాలు హిందుత్వం జాతీయత సాంస్కృతిక వారసత్వ పరిరక్షణ అభివృద్ధి శక్తివంతమైన భారతదేశం ఈ సిద్ధాంతాలకు ప్రేరణగా రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ( ఆర్ ఎస్ ఎస్ ) ఉంది. బిజెపి వికాసం (గ్రోత్ ) బిజెపి చిన్న పార్టీగా ప్రారంభమై, నేడు ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీలలో ఒకటిగా ఎదిగింది. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో విస్తృతంగా తన ప్రాభవాన్ని పెంచుకుంది. భారతీయ జనతా పార్టీ చరిత్ర అనేది ఒక సాధారణ పార్టీ నుంచి జాతీయ స్థాయికి ఎదిగిన ప్రస్థానం. ఇది రాజకీయ, సామాజిక ఆర్థిక రంగాలలో దేశాన్ని ప్రభావితం చేసింది. నాయకత్వం, కట్టుదిట్టమైన సంస్థాగత నిర్మాణం, స్పష్టమైన సిద్ధాంతాలు, వారసత్వ రహిత రాజకీయాలు , నిస్వార్థ కార్యకర్తలు ఈ పార్టీ విజయానికి ప్రధాన కారణాలు. నరేంద్ర మోడీ నాయకత్వం లో 2029 లో కూడా అధికారం చేపట్టి సరికొత్త రికార్డు ను నెలకొలపాలని ఆకాంక్షిద్దాం! కృషి చేద్దాం! భరతమాత బిడ్డలుగా గర్విద్దాం! సమాజ హితం కోసం జ్యోతులై వెలుగునిద్దాం! అనునిత్యం పార్టీ ఎదుగుదలలో భాగస్వాములమవుదాం! జై బిజెపి. జై జై నితిన్ నబిన్ డాక్టర్ దాసి నాగరాజు ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు, తెలంగాణ.

## పాస్టర్స్, క్రిస్టియన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ ర్యాలీ కార్యక్రమం






కుత్బుల్లాపూర్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కాన్స్టెన్సీ రివైవల్ పాస్టర్ ఫెలోషిప్, 127 డివిజన్ సీఎం పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ అసోసియేషన్ వారు తెలంగాణప్రభుత్వం సహకారంతో నిర్వహించిన రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా జయప్రదంగా జరిపించబడింది క్రైస్ట్ చర్చ్ ప్రార్థన మందిరము వెంకట్రామిరెడ్డి నగర్ నుండి సంజీవ్ గాంధీ నగర్ అండ్ రంగారెడ్డి నగర్ నందానగర్ నుండి గాంధీనగర్ క్రైస్ట్ చర్చి వరకు జరిపించబడింది ఈ యొక్క కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా తెలంగాణ క్రిస్టియన్ మైనార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఒ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ క్రిస్టియన్ మైనార్టీ కోఆర్డినేటర్ కల్లోజి రవికుమార్ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పాస్టర్స్. ఇంచార్జ్ గోడి శేఖర్, 127 డివిజన్ గౌట్ కోఆర్డినేటర్ ఆధరపు రవి పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కల్లోజి రవికుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ సీఎం రేవంత్ రెడ్డి కి ప్రభుత్వ నాయకులకు క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ కి ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు తెలంగాణ ప్రభుత్వం వారు క్రైస్తవ సమాజానికి గుర్తించి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తూ ఇలాంటి కార్యక్రమాలు చేయించుకోవడానికి సహకరిస్తున్నందుకు ధన్యవాదాలు తెలియజేశారు రవికుమార్, మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వానికి దీపక్ జాన్, కి ప్రత్యేకమైనటువంటి ధన్యవాదాలు తెలియజేశారు కుత్బుల్లాపూర్ కాన్స్టెన్సీ రివైవల్ పాస్టర్స్ ప్రేయర్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్. గోడి శేఖర్, జనరల్ సెక్రెటరీ బిషప్, ఎంఎస్ పీటర్, ట్రెజరర్ పాస్టర్ దయనిధి, ఆర్గనైజ్ సెక్రటరీ పాస్టర్ జి రాజశేఖర్, పాల్గొన్నారు. 125 డివిజన్ ప్రెసిడెంట్.మనోహర్, ట్రెజరర్ రెవరెండ్ స్.సువర్ణ రావు, వైస్ ప్రెసిడెంట్ బి. ప్రేమ్ దాసు, 126 డివిజన్ ప్రెసిడెంట్ పి డేవిడ్,సెక్రటరీ జీకే ప్రసాద్, ట్రెజరర్ నరసింహులు, 129 డివిజన్ ప్రెసిడెంట్ జనరల్ సెక్రెటరీ జాన్ ఐజాక్ బిషప్ జగన్ ఫ్రాన్సిస్,రెవరెండ్ సువార్త రాజు , ఆనంద్ బాబు, విజయపాల్ సుకుమార్, 130 డివిజన్ ఫౌండర్ బ్రదర్ చెన్నప్ప రెడ్డి, అధ్యక్షులు రెవరెండ్ సిహెచ్ బెల్తాజర్ రాజ్, జనరల్ సెక్రెటరీ రెవరెండ్ ఎస్ సువర్ణరాజ్, ట్రెజరర్ రెవరెండ్అబ్బాయ రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ రెవరెండ్ సిలువ రాజు రెవరెండ్ గాస్పర్, ఆర్గనైజర్127 డివిజన్ సిఎం . పాస్టర్స్ అండ్ క్రిస్టియన్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రెవరెండ్ జయ కుమార్, జనరల్ సెక్రెటరీ జాకోబ్, ట్రెజరర్ జఫన్యారంగారెడ్డి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ రాజేష్, పాస్టర్స్ జోసఫ్, పాస్టర్ శ్రావణ్, పాస్టర్ కట్టాచార్జి, 127 డివిజన్ లోని దైవజనులు అన్ని సంఘాలు పాల్గొన్నారు ఆల్ డివిజన్స్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు జనరల్ సెక్రెటరీ పాస్టర్లు, క్రిస్టియన్ లీడర్స్,తదితరులు పాల్గొన్నారు

## సిపిఐ పోరాటాలను ప్రజలకు తెలియచేయ్యడమే లక్ష్యం

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్




కుత్బుల్లాపూర్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): సిపిఐ పార్టీ చేసిన పోరాటాలను సాధించిన విజయాలను రాబోవు రోజుల్లో ప్రజల కోసం చేయాల్సిన పనులను తెలియజేయడానికి సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నేడు జగద్గిరిగుట్ట ప్రాంతంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమ సందర్భంగా సిపిఐ పార్టీ పోరాటం ఫలితంగానే జగద్గిరిగుట్టలో పేద ప్రజలు గుడిసెలు వేసుకొని నివాసం ఏర్పరచుకొని జీవించారని అది నేడు ఒక గొప్ప పేరు ప్రఖ్యాతలను సంపాదించుకోవడానికి కారణం సిపిఐ పార్టీని అని అన్నారు. నేడు జగద్గిరిగుట్టలో నివాసం ఏర్పరచుకున్న కొత్తవారికి జగద్గిరిగుట్ట ఎలా ఏర్పడింది అనే చరిత్ర తెలియదని ఆ చరిత్ర తెలియజేయడానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో బస్తి దావకాన కోసం, ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం, రోడ్డు వెడల్పు కోసం, శ్రీనివాస్ నగర్ కమ్యూనిటీ హాల్ రక్షణ కోసం, పరికిచెరువు పరిరక్షణ కోసం, జగద్గిరిగుట్ట, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ భూముల పరిరక్షణ కోసం పోరాటాలు నిర్వహించి అనేక విజయాలు సాధించిందని అన్నారు.అదేవిధంగా రాబోవు రోజుల్లో బస్ డిపో ఏర్పాటు కోసం, ప్రభుత్వ జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు కోసం, మల్టీపర్పస్ ఫంక్షన్ హాల్ కోసం, క్రీడా మైదానం కోసం పోరాటాలు నిర్వహిస్తారని వీటిని తెలియజేయడానికి సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సిపిఐ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాల్సిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్, రాష్ట్ర సమితి సభ్యులు ఏసురత్నం, మండల సహాయ కార్యదర్శి హరినాథ్ రావు, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు నరసింహారెడ్డి, ప్రజానాట్యమండలి అధ్యక్షులు ప్రవీణ్, బాబు యువజన సమైక్య కార్యదర్శి వెంకటేష్, శాఖా కార్యదర్శులు సహదేవరెడ్డి, వీరస్వామి, కొండయ్య, కె వెంకటేష్ సిపిఐ నాయకులు సత్యనారాయణ, రాజు, ఇమామ్, సామెల్, రామ్ రెడ్డి, బాలరాజు, రామచంద్రారెడ్డి, వెంకటాచారి, బిక్షపతి, సంతోష్, నరసింహ, యాదగిరి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

మన క్రాంతి KR TV

ఆంధ్రప్రదేశ్

epaper.krtvnews.com



# ఓడినా జగన్‌లో సైకో లక్షణాలు ఏమాత్రం తగ్గలేదు: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి



ఏపీ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్‌మోహన్ రెడ్డి 2024 అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి పాలైనా.. ఆయనలో సైకో లక్షణాలు ఇంకా పోలేదని ఏపీ రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి మండిపడ్డారు. రాష్ట్రాభివృద్ధికి అడ్డంకిగామారి ఆయన నిత్యం విషం చిమ్ముతున్నారని ధ్వజమెత్తారు. శనివారం మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. ప్రపంచమంతా అమరావతిని ఏకైక రాజధానిగా స్వాగతిస్తున్నాయని, పార్లమెంట్‌లో అన్ని పార్టీలు మద్దతు తెలిపాయని, అయినా జగన్, ఆయన ముఠా మాత్రం విష ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

రాజధాని అంశంపై సాక్షి మీడియాలో జగన్ రెడ్డే ప్రశ్నలు వేసుకొని, ఆయనే సమాధానాలు చెప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. గతంలో మూడు రాజధానుల పేరుతో ప్రజలను మభ్యపెట్టి ఐదేళ్లు నరకం చూపించారని విమర్శించారు. ఇప్పుడు ప్రజా రాజధానికి దేశమంతా మద్దతిస్తుంటే వైసీపీ ఎంపీలు పార్లమెంట్ నుంచి పారిపోయారని అన్నారు. దీన్నిబట్టే రాష్ట్రాభివృద్ధిపై వారికున్న చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతున్నదని మండిపడ్డారు. రాయలసీమకు జగన్మోహన్ రెడ్డి తీరని ద్రోహం చేశారని ఆరోపించారు.

సీమకు నీళ్లిస్తే బంగారం పండిస్తారన్న సిద్ధాంతంతో ముఖ్యమంత్రి చంద్రబాబు పనిచేస్తుంటే.. జగన్ మాత్రం అభివృద్ధికి అడ్డుపడుతున్నారని మంత్రి ఆగ్రహం వ్యక్తంచేశారు. రాయలసీమ ప్రాజెక్టులపై చర్చకు రావాలని సవాల్ విసిరితే జగన్ పారిపోతున్నారని అన్నారు. తన ఐదేళ్ల పాలనలో రూ.12 లక్షల కోట్ల బడ్జెట్‌లో కనీసం రూ.2 వేల కోట్లు కూడా సీమ ప్రాజెక్టులకు ఖర్చుచేయని వ్యక్తి, ఇప్పుడు రాయలసీమ లిఫ్ట్ పేరుతో డ్రామాలు ఆడుతున్నారని మండిపడ్డారు.

కూటమి ప్రభుత్వం కేవలం 20 నెలల్లోనే రూ.8,000 కోట్లతో రాయలసీమ ప్రాజెక్టుల పూర్తికి చర్యలు తీసుకుందని మంత్రి జనార్ధన్ రెడ్డి చెప్పారు. 738 కి.మీ. దూరంలో ఉన్న కుప్పానికి రూ.3,870 కోట్లతో హంద్రీనీవా నీటిని అందించిన ఘనత చంద్రబాబుదని గుర్తుచేశారు. శ్రీశైలం ప్రాజెక్టు మరమ్మతులకు రూ.203 కోట్లు కేటాయించామని, అవుకు రిజర్వాయర్ పనులను పూర్తి చేసి 20 వేల క్యూసెక్కుల నీటిని తరలించామని తెలిపారు. పులివెందులకు నీళ్లు తెచ్చిన చరిత్ర కూడా చంద్రబాబుదేనని అన్నారు.

జగన్ పాలనలో ఇసుక దోపిడీ, నిర్వహణ లోపంవల్లే అన్నమయ్య ప్రాజెక్ట్ కొట్టుకుపోయి 39 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారని మంత్రి ఆవేదన వ్యక్తంచేశారు. జీవో 365 ద్వారా 102 సాగునీటి ప్రాజెక్టుల పనులను జగన్ రద్దుచేశారని, డ్యాముల మరమ్మతులకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా రాయలసీమకు అన్యాయం చేశారని విమర్శించారు. ప్రభుత్వ వేధింపులవల్లే అల్ట్రాటెక్ వంటి పరిశ్రమలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయాయని, ఇప్పుడు తాము ఓర్వకల్లును ఇండస్ట్రియల్ హబ్‌గా మార్చి లక్షల కోట్ల పెట్టుబడులు తెస్తున్నామని చెప్పారు.

కర్నూలు విమానాశ్రయం కట్టింది, ఓర్వకల్లును అభివృద్ధి చేసింది టీడీపీ అని, అయితే వీటితో ఏ సంబంధం లేని తన తండ్రి విగ్రహాలను జగన్ అక్కడ పెట్టుకోవడం ఆయన నైజమని విమర్శించారు. రాయలసీమ అభివృద్ధి, సంక్షేమం కేవలం చంద్రబాబు నాయకత్వంతోనే సాధ్యమని ఆ ప్రాంత ప్రజలు బలంగా నమ్ముతున్నారని, 2024 ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా జగన్ తీరు మారలేదని మండిపడ్డారు.

# అమరావతి నిర్మాణంలో రాజీ పడొద్దు.. నిర్మాణ సంస్థలకు సీఎం ఆదేశాలు!



ఏపీ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణ పనులను వేగవంతం చేయడంపై సీఎం చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం తన క్యాంప్ కార్యాలయంలో మంత్రి నారాయణ, సీఆర్డీఏ, ఏడీసీ ఉన్నతాధికారులు, నిర్మాణ సంస్థల ప్రతినిధులతో ఆయన ఉన్నత స్థాయి సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం రాజధానిలో సుమారు రూ. 57,821 కోట్ల విలువైన వివిధ పనులు సాగుతున్నాయని, వీటిని నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు.

రాజధానిలో కీలకమైన హౌసింగ్, రోడ్లు, ట్రంక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎల్పీఎస్ పనులతో పాటు అసెంబ్లీ, హైకోర్టు, సచివాలయం వంటి ఐకానిక్ భవనాల నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని ముఖ్యమంత్రి సూచించారు. గత ప్రభుత్వం నిలిపివేసిన లేదా రద్దు చేసిన పనులకు సంబంధించి ఉన్న వివాదాలు, సమస్యలను పరిష్కరించి, సీఆర్డీఏ మళ్లీ టెండర్ల ప్రక్రియను పూర్తి చేసి పనులను అప్పగించినట్లు ఈ సమావేశంలో చర్చించారు. పెరిగిన నిర్మాణ వ్యయం వంటి సవాళ్లను అధిగమించి పనులు ముందుకు సాగుతున్నాయని అధికారులు వెల్లడించారు.

ఝుస్త్రఱ¬ూఎఝుశ్రీఱ: అమ్మమ్మల కాలం నాటి ఆరోగ్య రహస్యం.. హాట్ హాట్ వేసవిలో శక్తిని ఇచ్చే హెల్తీ, టేస్టీ రాగి అంబలి!

సమీక్షా సమావేశంలో సీఎం నిర్మాణ సంస్థల ప్రతినిధులతో కీలక వ్యాఖ్యలు చేశారు. "రాజధాని నిర్మాణాన్ని కేవలం ఒక కాంట్రాక్ట్ వర్క్ లాగా చూడొద్దు. ఈ అద్భుత నగరాన్ని నిర్మించే ప్రతి ఒక్కరూ చరిత్రలో భాగస్వాములు అవుతున్నారు. రాజధానిని నిర్మించే అవకాశం అందరికీ దక్కదు, దీనిని ఒక గొప్ప అవకాశంగా భావించి వినూత్నంగా నిర్మించాలి" అని అన్నారు. అమరావతిని ఒక 'ఫ్యూచర్ సిటీ'గా మార్చాలనే ప్రభుత్వ ఆలోచనను క్షేత్రస్థాయిలో అమలు చేయాల్సిన బాధ్యత మీపైనే ఉందని స్పష్టం చేశారు.

రాజధాని పనుల పురోగతిపై సీఎం కొన్ని కీలక మార్గదర్శకాలను జారీ చేశారు. ఇందులో భాగంగా ప్రతి నిర్మాణం అత్యున్నత నాణ్యతతో ఉండాలని., నిర్మాణాల్లో గ్రీన్ ఎనర్జీతో పాటు అత్యాధునిక టెక్నాలజీని వినియోగించుకోవాలన్నారు. వారం, నెలవారీ టార్గెట్లు పెట్టుకుని పనులు పూర్తి చేయాలని, వర్షాకాలం వచ్చేలోపు పూర్తి చేయాల్సిన పనులపై అధికారులు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేశారు. ప్రస్తుతం 20 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారు, పనుల వేగం పెంచేందుకు మ్యాన్ పవర్‌ను మరింత పెంచుకోవాల్సిన అవసరం ఉందని సీఎం సూచించారు.

నిర్మాణ పనుల్లో ఏ మాత్రం రాజీ పడబోమని, ప్రభుత్వం నిర్ణయించిన సమయానికి ప్రతి నిర్మాణం పూర్తి కావాలని సీఎం అధికారులకు సూచించారు. నిర్మాణ సంస్థలకు ఏవైనా వినూత్న ఆలోచనలు వస్తే వాటిని ప్రభుత్వంతో పంచుకోవచ్చని, రాజధాని ప్రతిష్టను పెంచేలా అందరూ కలిసి పనిచేయాలని కోరారు. ఖర్చు తగ్గించే చర్యలు తీసుకుంటూనే, అద్భుతమైన ఫలితాలను సాధించాలని అధికారులను మరియు కాంట్రాక్టర్లను చంద్రబాబు ఆదేశించారు.

## గతంలో మూడు ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారు..! ఇప్పుడు 'మావిగన్' పేరుతో జగన్ మరో నాటకం..!



ఏపీ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): అమరావతి రాజధాని అంశంపై ఆంధ్రప్రదేశ్ రాజకీయాలు మరోసారి వేడెక్కాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. గతంలో మూడు రాజధానుల పేరుతో ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టారని, ఇప్పుడు 'మావిగన్' పేరుతో మరో రాజకీయ నాటకానికి శ్రీకారం చుట్టారని ఆయన ఆరోపించారు. గతంలో అసెంబ్లీలో అమరావతిని రాజధానిగా అంగీకరించి మద్దతు తెలిపినవారే ఇప్పుడు మాట మార్చారని విమర్శించారు. టీడీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు అమరావతి అభివృద్ధిపై దృష్టి పెట్టిందని, కానీ, వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ అభివృద్ధి ఆగిపోయిందని అన్నారు.

2019లో టీడీపీ మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే రాష్ట్రానికి ఈ పరిస్థితి రాకపోయేదని ఆయన పేర్కొన్నారు అచ్చెన్నాయుడు... తమ పాలనలో దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని, గ్రామీణ మౌలిక సదుపాయాలను మెరుగుపరిచామని చెప్పారు. ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.54 వేల కోట్లు ఖర్చు చేసి మూడు ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టామని వివరించారు. జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిపై కక్ష సాధింపుగా వ్యవహరించిందని అచ్చెన్నాయుడు ఆరోపించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులు పూర్తిచేసినా రాజధాని నిర్మాణం పూర్తయ్యేదని, కానీ వాటిని కూడా నిలిపివేశారని అన్నారు. అమరావతిని శ్మశానం, ఎడారి అంటూ అవమానించారని, కులాల పేరుతో విభేదాలు రేపారని విమర్శించారు.

అమరావతిలో అవినీతి జరిగిందని ఆరోపణలు చేసినప్పటికీ వాటిని నిరూపించలేకపోయారని అన్నారు అచ్చెన్నాయుడు. మూడు రాజధానుల పేరుతో ప్రాంతీయ వైషమ్యాలు పెంచారని, ప్రజలను మోసం చేశారని తీవ్రంగా విమర్శించారు. రాష్ట్ర ప్రజల మధ్య విభేదాలు సృష్టించడం ద్వారా రాజకీయ లాభం పొందాలని ప్రయత్నించారని ఆరోపించారు. అమరావతి ఒక సెల్ఫ్ ఫైనాన్స్ ప్రాజెక్ట్ అని, దాని కోసం ప్రభుత్వ నిధులు అవసరం లేదని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. 29 వేల మంది రైతులు స్వచ్ఛందంగా 34 వేల ఎకరాలు భూమి ఇచ్చారని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 18 నెలల్లోనే అమరావతి పనులు మళ్లీ ప్రారంభమయ్యాయని తెలిపారు.

మూడు రాజధానుల వల్ల రాయలసీమ, కోస్తా, ఉత్తరాంధ్ర ప్రాంతాలకు ఏ ప్రయోజనం కలిగిందో చెప్పాలని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. గత ఐదేళ్లలో ప్రాజెక్టులు నిలిచిపోయాయని, ప్రజలను మోసం చేశారని అన్నారు. చివరగా, అమరావతి రాష్ట్ర భవిష్యత్తుకు కేంద్రబిందువుగా కొనసాగుతుందని, దాని ద్వారానే అన్ని ప్రాంతాల అభివృద్ధి సాధ్యమవుతుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రజలు మళ్లీ తప్పు నిర్ణయం తీసుకోరని, అభివృద్ధికి అనుకూలంగా నిలుస్తారని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు మంత్రి అచ్చెన్నాయుడు.

## జాతరలో బాదం పాలు తాగి 80 మందికి అస్వస్థత



ఏపీ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): శ్రీకాకుళం జిల్లాలో దారుణం జరిగింది. శ్రీకాకుళం గ్రామీణ మండలం సింగుపురంలో బాదంపాలు తాగి సుమారు 80 మంది అస్వస్థతకు గురయ్యారు. వాంతులు, విరేచనాలు, జ్వరం, కడుపులో నొప్పి, కళ్లు తిరగడం వంటి లక్షణాలతో బాధపడటంతో ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

వివరాల్లోకి వెళ్తే.. సింగుపురంలో ఈ నెల 1, 2వ తేదీల్లో కొండమ్మ తల్లి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓ వ్యక్తి వ్యాన్‌లో బాదం పాలు తీసుకొచ్చి పాత పంచాయతీ కార్యాలయం వేప చెట్టు కింద విక్రయించాడు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంతో జాతరకు వచ్చిన వారిలో చాలామంది ఆ బాదం పాలు కొనుగోలు చేసి తాగారు. ఈ క్రమంలో గురువారం అర్ధరాత్రి నుంచి విపరీతమైన కడుపు నొప్పి రావడంతో ఆస్పత్రుల బాట పట్టారు. ఈ ఘటనపై కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ స్పందించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ప్రత్యేక బృందాన్ని నియమించి సమగ్ర విచారణ చేయిస్తున్నామని చెప్పారు.

## తిరుపతిలో వైసీపీ భారీ నిరసన.. ఉద్రిక్తత



ఏపీ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేస్తూ తిరుపతిలో వైసీపీ శ్రేణులు భారీ నిరసన చేపట్టారు. తిరుపతి నియోజకవర్గ ఇంచార్జి భూమన అభినయ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు తాతయ్యగుంట గంగమ్మ ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ర్యాలీకి సిద్ధమయ్యారు. ఈ క్రమంలో నిరసనకారులను అడ్డుకునేందుకు పోలీసులు భారీగా మోహరించడంతో అక్కడ ఉద్రిక్త వాతావరణం నెలకొంది.

ఈ సందర్భంగా భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ పోలీసుల తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 30 యాక్ట్ పేరుతో నిరసనలను అడ్డుకుంటున్నారని ఇది ప్రజాస్వామ్య విరుద్ధమని మండిపడ్డారు. పవిత్రమైన టీటీడీ చైర్మన్ పదవిలో ఉన్న వ్యక్తి హిందూ ధర్మంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్నారని, అందుకే రాష్ట్రవ్యాప్తంగా తాము ఈ ఆందోళనలు చేపట్టామని చెప్పారు. పోలీసులు ఎన్ని అడ్డంకులు సృష్టించినా తమ పోరాటం ఆగదని భూమన అభినయ్ రెడ్డి హెచ్చరించారు.

## ఎన్నికల్లో అక్రమాలు.. చిక్కుల్లో జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి



ఏపీ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): నెల్లిమర్ల జనసేన ఎమ్మెల్యే లోకం నాగమాధవి ఎన్నికల అక్రమాలకు పాల్పడ్డారంటూ వచ్చిన ఫిర్యాదు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ఆమెకు చెందిన 'మిరాకల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్' సంస్థ ద్వారా 2024 ఎన్నికల సమయంలో భారీగా నగదు మళ్లించారని ఆరోపణలు వెల్లువెత్తాయి. ఆ సంస్థలో పని చేసిన మాజీ ఉద్యోగి ఆనంద్ పక్కా సాక్ష్యాధారాలతో కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. దీంతో ఈ వ్యవహారం వెలుగులోకి వచ్చింది. 2024 జనవరి నుంచి ఏప్రిల్ వరకు సుమారు 300 మంది ఉద్యోగుల ఖాతాల్లోకి జీతంతో పాటు అదనంగా రూ. 1 లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు జమ చేసి, ఆ తర్వాత ఆ మొత్తాన్ని నగదు రూపంలో వెనక్కి తీసుకున్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.

ఈ 'శాలరీ రౌండ్ ట్రిప్పింగ్' పద్ధతి ద్వారా ...

ఈ 'శాలరీ రౌండ్ ట్రిప్పింగ్' పద్ధతి ద్వారా సేకరించిన కోట్లాది రూపాయలను ఎమ్మెల్యే నాగమాధవి ఎన్నికల ఖర్చుల కోసం అక్రమంగా వినియోగించారని బాధితుడు ఆరోపించారు. సాధారణంగా చూపించే అధికారిక ఎన్నికల వ్యయానికి, క్షేత్రస్థాయిలో జరిగిన వాస్తవ ఖర్చులకు పొంతన లేదని, ఉద్యోగుల బ్యాంక్ ఖాతాలను అడ్డం పెట్టుకుని నిబంధనలను యథేచ్ఛగా ఉల్లంఘించారని ఫిర్యాదులో వివరించారు. ఈ తీవ్రమైన ఆరోపణలపై రాష్ట్ర ఎన్నికల కమిషన్ తక్షణమే స్పందించింది. దీనిపై సమగ్ర విచారణ జరిపి పూర్తి నివేదికను సమర్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించింది. దీంతో సాఫ్ట్‌వేర్ కంపెనీ ముసుగులో జరిగిన ఈ 'క్యాష్ బ్యాక్' వ్యవహారం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా హాట్ టాపిక్‌గా మారింది.

# డ్రగ్స్ రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## విద్యాసంస్థలలో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి

## గంజాయి సాగు చేస్తే రైతు పథకాలు రద్దు

## మాదక ద్రవ్యాల నియంత్రణకు సమన్వయంతో పనిచేయాలి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



మహబూబాబాద్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారుల తో కలిసి జిల్లాస్థాయి నార్కో సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలో నమోదవుతున్న ఎన్‌డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్య లు, మాదకద్రవ్యాల వాడకం నియంత్రణ చర్యలు, మాదకద్రవ్యాల నివారణ కోసం శాఖల వారీగా చేపట్టాల్సిన పనులు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలు చేయాల్సిన కార్యక్రమాలపై చర్చించారు. మాదక ద్రవ్యాల నిర్మూలన వాల్‌పోస్టర్‌లు, హ్యాండ్‌బుక్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎక్కడైనా గంజాయి సాగు జరుగుతుందో పరిశీలించి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలలు ముగిసిన సందర్భంలో పరిసరాల్లో ఉన్న పాన్‌షాప్ వంటి వాటిపై నిఘా పెట్టాలని అన్నారు. జిల్లాలో ఎక్కడా బహిరంగంగా మద్యం సేవించకుండా చూడాలన్నారు. ప్రతి మండలంలో తహసీల్దార్, ఎంపీడీవో, పోలీస్, మండల వ్యవసాయ అధికారి, వైద్యాధికారులు పంచాయతీ కార్యదర్శు లతో సమావేశం నిర్వహించి డ్రగ్స్ నియంత్రణ ప్రణాళిక రూపొందించాలన్నారు. జిల్లాలో ఉన్న సినిమా థియేటర్ల పరిసరాలను రాత్రి సమ యాల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ సూచించారు. జిల్లాలో ఉన్న బార్ లు, వైన్‌షాప్‌లు, ప్రభుత్వ నిర్ధేశిత సమయపాలన పాటించేలా చూడా లన్నారు. బార్ నిర్వహాకులతో వాట్సాప్ గ్రూప్ తయారుచేసి ప్రతిరోజు ఎప్పుడు మూసివేస్తున్నారో సమాచారం అందించాలన్నారు. డ్రగ్స్ ని యంత్రణపై విస్తృతంగా ప్రచారం కల్పించాలని డ్రగ్స్, గంజాయి వల్ల కలిగే నష్టాలను వివరించే వీడియోలు, పోస్టర్‌లు ప్రదర్శించాలని, అవగాహన కల్పించాలన్నారు. డ్రగ్స్ పరీక్షల నిర్వహణకు అవసరమైన యూరిన్ కిట్‌లను పోలీస్‌లు, ఎక్సైజ్ శాఖ అధికారుల వద్ద అందుబా టులో ఉంచాలని డీఎంహెచ్‌వోకు సూచించారు. రైస్‌మిల్లులు, ఇటుక బట్టీల వద్ద కార్మిక అధికారి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న ఎస్సీ , ఎస్టి బీసీ మైనార్టీ, సంక్షేమ వసతి గృహాలు పాఠశాలలలో ప్రత్యేక నిఘా పెట్టి అవగాహన ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని, జూనియర్ కళాశాలలో విద్యార్థుల యొక్క మానసిక ఆరోగ్య స్థితిగతులను గమనిస్తూ ఉండాలని, జిల్లాలోని రైతులు రహస్యంగా ఏమైనా గంజాయిని సాగు చేస్తే వారికి లభించే రైతు భరోసా, రైతుబంధు, రైతు బీమా తదితర పథకాలను రద్దు చేస్తామని హెచ్చరించారు, మాదకద్రవ్యాల నిరోధక విభాగం జిల్లాలో పూర్తిస్థాయిలో పనిచేయాలని అందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు, డిఅడేక్షన్ సెంటర్ ఏర్పాటు కోసం స్థలం పరిశీలన సేకరణ చేయాలని సూచించారు, జిల్లాలోని అన్ని మండలాలు గ్రామాలలో ఉన్నటువంటి మెడికల్ షాపులలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు, ఈ సమావేశంలో రెవెన్యూ డివిజన్ అధికారులు మహబూబాబాద్, తొర్రూరు కృష్ణవేణి, జడ్పీ సీఈవో పురుషోత్తం, గణేష్, డీఎస్పీ తిరుపతిరావు, ఎక్సెస్ సూపర్డెంట్ కిరణ్ కుమార్, డ్రగ్ ఇన్స్పెక్టర్ ఉమారాణి, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, విద్యాశాఖ అధికారి రాజేశ్వర్, ఇంటర్మీడియట్ అధికారి మదర్, ట్రైబల్, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అధికారులు దేశీ రామ్ నాయక్, శ్రీనివాస్, శ్రీనివాస్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# ముగ్గురు కొడుకులున్నా బుక్కెడు బువ్వకు నోచుకుని ఓ బక్కచిక్కిన తల్లి

**9 నెలలు కడుపు లో దాచి లోకానికి పరిచయం చేసిన తల్లి ప్రేమను మరిచిన ముర్ఖులు**

**ఆపన్నహస్తం కోసం ఎదురుచూస్తున్న శతాధిక వృద్ధురాలు**

**కొడుకులకు బుద్ది చెప్పి ఆదుకోవాలని అధికారులను వేడుకుంటున్న తల్లి**





సూర్యాపేట/ మోతె, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): కడుపునిండా అన్నం పెట్టి, కంటికి రెప్పలా చూసుకుంటారని, అనుకుంటే కన్న కొడుకులే కాటికి చేరేలా చేస్తున్నారని, బుక్కెడు బువ్వకోసం ఎదురుచూస్తున్న,శతాధిక వృద్ధురాలి ఆకలి కేకలు, మోతే మండలం నామవరం గ్రామంలో మారుమోగుతున్నాయి. వివరాల్లోకి వెళితే. సూర్యాపేట జిల్లా మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన నల్లగంతుల వెంకమ్మ (95) భర్త మూడు సంవత్సరాల క్రితం అనారోగ్యంతో మరణించాడు. వెంకమ్మ కు ముగ్గురు కుమారులు పాపయ్య, వెంకన్న, ఎల్లయ్య, లు ఉన్నారు. ఇంతవరకు బాగానే ఉంది ఇగ ఇక్కడే మొదలైంది అసలు కథ.. తండ్రి మరణించాక తల్లిని మంచిగా చూసుకుంటామని, నమ్మ పలికిన ఆ ముగ్గురు కొడుకులు తల్లిపేరుమీద ఉన్న మూడెకరాల తొమ్మిది గుంటల స్థలాన్ని, తలా ఒక ఎకరం మూడు గంటల చొప్పున తల్లితో సంతకాలు పెట్టించుకుని, రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఇంకేముంది వాళ్ళ పని అయిపోయిందని, తల్లితో మాకేం పని ఉందని కన్నతల్లిని ఒంటరిని చేసి, ఊర్లో వదిలేసి వెళ్లారు. కొడుకులు చేసిన పనికి అవాక్కైన ఆ బక్కచిక్కిన తల్లి, నా కొడులకు బుద్ధిచెప్పి నాకు బుక్కెడు అన్నం పెట్టించండి. మహాప్రభో అంటూ సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఆర్డీఓ అధికారిని స్థానికుల, సహాయంతో సంప్రదించింది. స్పందించిన ఆర్డీఓ వెంటనే ఆ ముగ్గురు కొడుకులను పిలిపించి, ఒక్కక్కరూ నెలకు 15 వందల రూపాయల చొప్పున ఆ తల్లికి ఇవ్వాలని ఆదేశాలు జారీచేశారు. అయినా ఆర్డీఓ ఆదేశాలు సైతం లెక్కచేయకుండా, తల్లిని అక్కడే వదిలేసి వెళ్లారు. ఆ ముగ్గురు కొడుకులు. దిక్కుతోచని స్థితిలో బిడ్డను ఆశ్రయించింది ఆ తల్లి. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు కిందపడి నడుములు విరిగిన ఆ కన్నతల్లిని పోషించలేక కూతురు సైతం ఇబ్బంది పెడుతుంది. ఆస్తి పొందిన ముగ్గురు కొడుకులకు, బుద్ధి చెప్పి తనకు బుక్కెడు అన్నం పెట్టాలని, నిస్సహాయస్థితిలో ఉన్న, ఆతల్లి వెంకమ్మ, స్థానికులు జిల్లా కలెక్టర్, అధికారులను వేడుకుంటున్నారు.

# సమాజానికి సేవే మహోన్నత ధర్మం అని చాటుతున్న ఎస్సీ కాలనీ యువత

**-నారాయణగిరి ఎస్సీ కాలనీలో ఆదర్శంగా నిలుస్తున్న యువత**



ధర్మసాగర్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం నారాయణగిరి గ్రామంలోని ఎస్సీ కాలనీలో మృతి చెందిన కుటుంబాలకు రూ.5,000 చొప్పున చేయూత. సమాజంలో బాధలో ఉన్నవారికి అండగా నిలవడం మనిషి గొప్ప గుణం.మానవత్వాన్ని ప్రతిబింబిస్తూ నారాయణగిరి ఎస్సి కాలనీలోని యూత్ కాలనీ యువత ఆదర్శంగా నిలుస్తున్నారు.ఇటీవల కాలనీలో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి,వారి కష్టసమయంలో తోడుగా నిలవాలని సంకల్పించిన యువత,సభ్యులు,ప్రతికుటుంబానికి రూ.5,000 చొప్పున ఆర్థిక సహాయం అందించారు.ఈ కార్యక్రమంలో భాగంగా యువత సభ్యులు బాధిత కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకుని,వారికి సానుభూతి వ్యక్తం చేశారు.ఈ చిన్న సహాయం వారి బాధను కొంత మేర తగ్గిస్తుందని వారు తెలిపారు.ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ఇలాంటి సహాయం ఎంతో ఉపయోగపడుతుందని స్థానికులు అభిప్రాయం వ్యక్తం చేశారు.యువత సభ్యులు మాట్లాడుతూ,"మన కాలనీలో ఎవరికైనా ఇలాంటి పరిస్థితి ఎదురైతే మనమంతా ఒక కుటుంబంగా ఉండాలి.చిన్న సహాయం అయినా పెద్ద మార్పు తీసుకురాగలదు"అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను,కొనసాగిస్తామని యువత తెలిపారు.ఈ సందర్భంగా కాలనీ పెద్దలు,ప్రజలు,యువత సేవా భావాన్ని అభినందిస్తూ,ఇతర ప్రాంతాల యువత కూడా ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.ఇలాంటి చర్యలు సమాజంలో ఐక్యతను పెంపొందించడంలో ముఖ్యపాత్ర పోషిస్తాయని అన్నారు.

# ఖమ్మం నగరం లో 13,16 వ డివిజన్ లలో గంగమ్మ గుడి పరిసరాల్లో ఎస్.టి.పి పైప్‌లైన్ నిర్మాణంపై స్థానికుల ఆందోళన



ఖమ్మం, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): నగరంలోని గంగమ్మ గుడి ప్రాంతంలో జీ సి ప్రతిపాదిత ఎస్.టి.పి పైప్‌లైన్ నిర్మాణంపై స్థానిక ప్రజల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఖమ్మం నగరం 13వ డివిజన్ పరిధిలో నివసిస్తున్న ప్రజలు తమ నివాసాల సమీపంలో పైప్‌లైన్ పనులు చేపట్టడం వల్ల అనేక సమస్యలు తలెత్తే అవకాశముందని పేర్కొంటున్నారు. స్థానికుల విన్నపం మేరకు, గంగమ్మ గుడి వద్ద ఉన్న రహదారి 13, 16వ డివిజన్ పరిధిలో నివసిస్తున్న కుటుంబాలు తమ ప్రాంతంలో డ్రైనేజ్ పైప్‌లైన్ నిర్మాణాన్ని పునఃపరిశీలించాలని, అధికారులను కోరుతున్నారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో ఇళ్ల మధ్యలో పైప్‌లైన్ పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం రావడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ పైప్‌లైన్ నిర్మాణం వల్ల భవిష్యత్తులో ఆరోగ్య సమస్యలు తలెత్తే ప్రమాదం ఉందని, అలాగే చెడు వాసనలు, కాలుష్యం పెరిగే అవకాశం ఉందని స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఉన్న కుటుంబాలకు ఇది ఇబ్బందికరంగా మారుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇదిలా ఉండగా, ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించి, ప్రజలకు ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ప్రజల నివాస ప్రాంతాలకు దూరంగా పైప్‌లైన్ నిర్మాణం చేయాలని, లేదంటే తమ సమస్యలను పరిష్కరించే వరకు పనులను నిలిపివేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంపై సంబంధిత అధికారులను పలుమార్లు సంప్రదించినప్పటికీ స్పష్టమైన హామీ లభించలేదని స్థానికులు తెలిపారు. ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా వెంటనే స్పందించి సరైన నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సమస్యపై అధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సి ఉంది.

# సూర్యాపేటలో రగ్బీ పోటీలు నిర్వహించడం హర్షణీయం

**-ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి**





సూర్యాపేట, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): రగ్బి అసోసియేషన్ ఆధ్వర్యంలో, రగ్బి అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ వారి సహకారంతో,సూర్యాపేట పట్టణంలో రాష్ట్ర స్థాయి రగ్బి పోటీలు నిర్వహించడం, హర్షనీయమని ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. కుడకుడ క్రికెట్ మైదానంలో శనివారం, ఆదివారం జరుగనున్న, రగ్బీ పోటీలను మున్సిపల్ చైర్ పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదితో, కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ, రగ్బీ పోటీలు అమెరికా, యూరప్ దేశాల్లో ప్రత్యేకంగా ఆడే ఆటలని, అటువంటి ఆటలను సూర్యాపేట లో నిర్వహించడం, చాలా సంతోషమని అన్నారు. వేసవికాలం కాబట్టి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. తాను విదేశాల్లో ఉద్యోగాలు చేసినప్పుడు, క్రీడల్లో పాల్గొనేవాడినని చెప్పారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడలను ప్రోత్సహించాలనే ఉద్దేశంలోనే, సీఎం కప్ పోటీలను తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించారని, అటువంటి ముఖ్యమంత్రి లభించడం మన అదృష్టం అని అన్నారు.క్రీడాకారులను ప్రోత్సహించవలసిన అవసరం ఉందని, గెలుపోటములను స్ఫూర్తితో, తీసుకొని ఆడాలని ఆయన అన్నారు. ఈ పోటీల్లో 13 జిల్లాల నుంచి 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కొండపల్లి దిలీప్ రెడ్డి, కొణతం రాజేష్, గుణగంటి హేమ సతీష్ , కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోతి గోపాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అంజద్ అంజలి, నాయకులు, అక్కినపల్లి జానయ్య, రాచకొండ శ్రీనివాస్ , ఆలేటి మాణిక్యం, దివ్య, నిర్వాహకులు తరుణ్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆదిత్య, జగన్, ఆంథోని, మహేందర్ పాల్గొన్నారు

# ఖమ్మం లో ఘనంగా రన్ ఫర్ జీసస్ ప్రపంచ శాంతి ర్యాలీ




ఖమ్మం, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ప్రపంచ శాంతి కోసం ఖమ్మం పట్టణంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం కో ఆర్డినేటర్ చల్లగుండ్ల రమేష్ బాబు మరియు ఆహ్వాన కమిటీ సభ్యులు పి.జేకర్యా , సత్యం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆఫీసు ఇంచార్జ్ దయాకర్ రెడ్డి జెండా ఊపి ర్యాలీనీ ప్రారంభించినారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ శాంతి కోసం , యేసు ప్రభువు ఇచ్చే శాంతి మన దేశానికి కావాలి అని కోరుతు ఉన్న క్రైస్తవులను అభినందిస్తూ మేము ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటామని అన్నారు . మరో అతిధి కతోలిక బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా మానవాళికి యేసు మాత్రమే శాంతి అని మానవులంతా యేసు ఇచ్చే శాంతిని కోరుతూ కలిసి మెలిసి ఉండాలని కోరారు. కమిటీ సభ్యులు జేకర్యా, సత్యం ఖమ్మం పట్టణం లో క్రైస్తవులంత సమైక్యత కలిగి వేలాది మంది ప్రజలు తరలి వచ్చి శాంతి ర్యాలీలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . క్రైస్తవ రాజకీయ నాయకులు పల్లా రాజశేఖర్ ( సిఎస్ఐ పీస్ కమిటీ చైర్మన్ ), బొమ్మెర రామ్మూర్తి ( ఖమ్మం జిల్లా క్రైస్తవ నాయకులు ) పాల్గొని ప్రజలు శాంతి కలిగి మత సామరస్యంను కాపాడాలని వ్యక్తపరిచినారు . పలువురు క్రైస్తవ పెద్దలు , నాయకులు పాల్గొని ప్రపంచ శాంతి కోసం ప్రార్ధనలు చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ మరియు రఘునాథ పాలెం , పాలేరు నియోజకవర్గం , ఖమ్మం రూరల్ మండలం నుండి ప్రజలు పెద్ద సంఖ్య లో పాల్గొన్నారు . ఈ ర్యాలీ వేల మందితో పెవిలియన్ గ్రౌండ్ నుండి జడ్పీ సెంటర్ మీదుగా ఎన్టీఆర్ సర్కిల్ కాలేజ్ గ్రౌండ్ వరకు కొనసాగింది . ఈ కార్యక్రమములో నిర్వహణ కమిటీ సభ్యులు ఆర్.సి.యం చర్చి జనరల్ సెక్రటరీ ఫాదర్ శౌరి , ఏర్పుల ప్రభాకర్ రావు (హెబ్రోన్ చర్చి ఎల్డర్) , పట్టణ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ లు కొమ్ము బాబురావు , పాల్ సంజీవరావు , రమేష్ పాల్ , నేలాల బాలస్వామి (సుజనరాయ్ మినిస్ట్రీస్) , బి వి రత్నం (పాలేరు అధ్యక్షులు ) సామ్యూల్ పిన్ని , చిన్ని డేవిడ్ , జీవ రత్నం , సుందర్ రావు , సంతోష్ కుమార్ , అబ్రాహాము , ఫాదర్ ఐజెక్ , విజయ్ , ప్రసాద్ , యోహాను , విలియం కెరీ , సురేష్ , రవి కిరణ్ , శ్యామ్ బాబు తదితరులు పాల్గొన్నారు .

# డయాబెటిస్ ఉన్నవారికి ఎంతో ఉపయోగపడే పోషకం ఇది.. ఎందులో లభిస్తుందంటే..?



హెల్త్ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): చక్కెర తినాలనే కోరిక (షుగర్ క్రేవింగ్స్) చాలా మందిలో సాధారణంగా కనిపించే సమస్య. అయితే ఈ కోరికలను అదుపులో పెట్టుకోకుండా తరచుగా తీపి పదార్థాలు తీసుకుంటే, ఆరోగ్యంపై తీవ్రమైన ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఈ నేపథ్యంలో పోషకాహార నిపుణులు షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడానికి సులభమైన మార్గాలను సూచించారు. ముఖ్యంగా క్రోమియం అనే ఖనిజం అధికంగా ఉండే ఆహారాలను తీసుకోవాలని నిపుణులు తెలియజేస్తున్నారు. క్రోమియం శరీరంలో రక్తంలో చక్కెర స్థాయిలను సమతుల్యం చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది ఇన్సులిన్ పనితీరును మెరుగుపరచడంతో పాటు, ఆకలి, తీపి పదార్థాలపై కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది. క్రోమియం పికోలినేట్ అనే రూపంలో ఈ ఖనిజం సప్లిమెంట్లలో ఎక్కువగా లభిస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఇది ముఖ్యంగా డయాబెటిస్ ఉన్నవారిలో రక్తంలో చక్కెర స్థాయిలను తగ్గించడంలో ఉపయోగపడుతుందని అధ్యయనాలు సూచిస్తున్నాయి.

**వీటిని తీసుకోవాలి..**

క్రోమియం అధికంగా ఉండే ఆహారాలలో బ్రోకలీ ముఖ్యమైనది. ఇది పోషకాలు సమృద్ధిగా ఉండే కూరగాయగా మాత్రమే కాకుండా, రోజువారీ క్రోమియం అవసరాన్ని కూడా కొంతవరకు తీర్చగలదు. అలాగే దాల్చిన చెక్క (సినమన్) కూడా సహజంగా క్రోమియం అందించే పదార్థంగా భావించబడుతుంది. ఇది రుచిని పెంచడమే కాకుండా, ఆరోగ్యానికి కూడా మేలు చేస్తుంది. బెర్రీలు కూడా క్రోమియంకు మంచి వనరులుగా పరిగణించబడుతున్నాయి. బ్లూబెర్రీలు, స్ట్రాబెర్రీలు వంటి పండ్లు తీపి రుచితో పాటు శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. ఈ ఆహారాలను రోజువారీ డైట్‌లో చేర్చడం ద్వారా శరీరానికి సహజంగా క్రోమియం అందించవచ్చని నిపుణులు చెబుతున్నారు. అయితే ఏ ఆహారం అయినా మితంగా తీసుకోవడం ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు. సమతుల్య ఆహారం పాటించడం ద్వారా మాత్రమే షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించవచ్చు. ఒకే పదార్థంపై ఆధారపడకుండా వివిధ రకాల పోషకాలు ఉన్న ఆహారాలను తీసుకోవడం అవసరం.

**షుగర్ క్రేవింగ్స్‌ను తగ్గించుకోవచ్చు..**

ఇంకా ముఖ్యమైన విషయం ఏమిటంటే టైప్-2 డయాబెటిస్ ఉన్నవారిలో క్రోమియం స్థాయిలు తక్కువగా ఉండే అవకాశం ఉందని పరిశోధనలు చెబుతున్నాయి. ఇన్సులిన్ రెసిస్టెన్స్ వంటి సమస్యలతో కూడిన మెటబాలిక్ సిండ్రోమ్‌లో కూడా ఇది కీలక పాత్ర పోషిస్తుంది. వయస్సు పెరుగుతున్న కొద్దీ క్రోమియం స్థాయిలు తగ్గే అవకాశం ఉండటంతో, సరైన ఆహారంతో పాటు అవసరమైతే సప్లిమెంట్లు కూడా తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. క్రోమియం ఉన్న ఆహారాలను రోజువారీ జీవనశైలిలో చేర్చడం ద్వారా షుగర్ క్రేవింగ్స్‌ను నియంత్రించడంతో పాటు, సమగ్ర ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని వైద్యులు తెలియజేస్తున్నారు.

# మొలకలను మీరు ఎలా తింటున్నారు..? నేరుగా తినకూడదు, ఎందుకంటే..?



హెల్త్ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): మొలకలు (స్ప్రౌట్స్) ఆరోగ్యకరమైన ఆహారంగా చాలా కాలంగా మంచి పేరు సంపాదించుకున్నాయి. సలాడ్లు, చాట్స్, బ్రేక్‌ఫాస్ట్ బౌల్స్‌లో వీటిని ఎక్కువగా ఉపయోగిస్తారు. ఎక్కువగా ముడిగా తింటేనే ఆరోగ్యానికి మంచిదని చాలా మంది భావిస్తారు. బరువు తగ్గేందుకు, క్లీన్ ఈటింగ్ డైట్‌లో కూడా స్ప్రౌట్స్‌ను విస్తృతంగా సూచిస్తారు. అయితే ఆహారం ఎంత ముఖ్యమో దాన్ని ఎలా తీసుకుంటామన్నది కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. స్ప్రౌట్స్ పోషకాలను కలిగి ఉన్నప్పటికీ, ప్రతిరోజూ ముడిగా తినడం మంచిది కాకపోవచ్చునని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ముడి మొలకలు తినడంలో ఒక ముఖ్యమైన సమస్య బ్యాక్టీరియా ప్రమాదం. మొలకలు వేడి, తేమ ఉన్న వాతావరణంలో పెరుగుతాయి. ఇదే పరిస్థితులు ఈ.కోలి, సాల్మొనెల్లా వంటి హానికర బ్యాక్టీరియా పెరగడానికి అనుకూలంగా ఉంటాయి.

**ప్రోటీన్‌కు ప్రధాన వనరు కాదు..**

మొలకలు తయారీ సమయంలో కలుషితం అయితే ఈ బ్యాక్టీరియా వేగంగా పెరిగే అవకాశం ఉంటుంది. కేవలం నీటితో కడగడం వల్ల ఇవి పూర్తిగా తొలగిపోవని నిపుణులు హెచ్చరిస్తున్నారు. అందుకే మొలకలను తేలికగా ఆవిరి పట్టించడం లేదా వేయించడం ద్వారా తినడం సురక్షితమైన మార్గంగా భావిస్తున్నారు. స్ప్రౌట్స్‌ను ప్రోటీన్ అధికంగా ఉండే ఆహారంగా చాలా మంది భావిస్తారు. అయితే ఇది పూర్తిగా నిజం కాదని కూడా నిపుణులు చెబుతున్నారు. 100 గ్రాముల స్ప్రౌట్స్‌లో కేవలం 3-4 గ్రాముల ప్రోటీన్ మాత్రమే ఉంటుంది. ఇది ఇతర ప్రోటీన్ వనరులతో పోలిస్తే తక్కువ. అందువల్ల స్ప్రౌట్స్‌ను ప్రధాన ప్రోటీన్ వనరుగా కాకుండా, ఉపాహారంగా మాత్రమే తీసుకోవడం మంచిది. సరైన ప్రోటీన్ కోసం పప్పులు, పనీర్, గుడ్లు, టోఫు, శనగలు వంటి ఆహారాలను తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు.

**సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉంటే..**

అంతేకాకుండా ముడి మొలకలు జీర్ణక్రియపై కూడా ప్రభావం చూపవచ్చు. వీటిలో అధికంగా ఫైబర్, ఫెర్మెంటబుల్ కార్బోహైడ్రేట్లు ఉండటం వల్ల కొందరికి జీర్ణ సమస్యలు రావచ్చు. ముఖ్యంగా సున్నితమైన జీర్ణ వ్యవస్థ ఉన్నవారికి లేదా ఐబిఎస్ వంటి సమస్యలు ఉన్నవారికి ఉబ్బరం, గ్యాస్, కడుపు నొప్పి వంటి సమస్యలు తలెత్తే అవకాశం ఉంది. కనుక మొలకలను తేలికగా వండి తీసుకోవడం వల్ల సులభంగా జీర్ణమవుతాయి.

**ఎలా తినాలి..?**

మొలకలను నిల్వ చేయడం కూడా చాలా ముఖ్యమైన విషయం. ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల బ్యాక్టీరియా పెరుగుదల కొంత వరకు తగ్గుతుంది, కానీ పూర్తిగా ఆగదు. అందుకే మొలకలను ఫ్రిజ్‌లో ఉంచి 24 నుంచి 48 గంటల్లోపే ఉపయోగించడం మంచిది. ఎక్కువ రోజుల పాటు నిల్వ ఉంచితే అవి చెడిపోయే ప్రమాదం ఉంటుంది. స్ప్రౌట్స్ పోషకాలు ఉన్న ఆహారం అయినప్పటికీ, వాటిని ఎలా తింటామన్నది చాలా ముఖ్యం. ముడిగా కాకుండా తేలికగా వండి తినడం, సరైన విధంగా నిల్వ చేయడం ద్వారా వాటి ప్రయోజనాలను సురక్షితంగా పొందవచ్చని పోషకాహార

మన క్రాంతి KR TV ఆదివారం 05 ఏప్రిల్ 2026
# క్రీడలు
epaper.krtvnews.com

## స్లో ఓవర్ రేట్.. శ్రేయాస్ అయ్యర్‌కు రెండోసారి ఫైన్



స్పోర్ట్స్ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్‌లో భాగంగా శుక్రవారం చెన్నై సూపర్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు అయిదు వికెట్ల తేడాతో విజయాన్ని నమోదు చేసింది. ఆ మ్యాచ్‌లో పంజాబ్ కెప్టెన్ అద్భుతమైన హాఫ్ సెంచరీ నమోదు చేశాడు. అయితే ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టు స్లో ఓవర్ రేట్‌కు పాల్పడింది. దీంతో పంజాబ్ కెప్టెన్ అయ్యర్‌కు జరిమానా విధించారు. 24 లక్షల ఫైన్ విధిస్తున్నట్లు ఐపీఎల్ పేర్కొన్నది. ఈ సీజన్‌లో రెండోసారి పంజాబ్ జట్టు ఐపీఎల్ ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు పాల్పడింది. ఐపీఎల్‌లోని ఆర్టికల్ 2.22 ప్రకారం పంజాబ్ కింగ్స్ తప్పిదం చేసినట్లు ఐపీఎల్ పేర్కొన్నది.

తన తొలి మ్యాచ్‌లో కూడా పంజాబ్ జట్టుకు స్లో ఓవర్ రేట్ కింద ఫైన్ పడింది. ఫస్ట్ మ్యాచ్‌లో శ్రేయాస్ అయ్యర్‌కు 12 లక్షల జరిమానా విధించారు. ఇప్పుడు ఆ ఫైన్‌ను రెట్టింపు చేసి 24 లక్షల జరిమానా వేశారు. ఐపీఎల్ మీడియా అడ్వైజరీ ఓ ప్రకటనలో ఈ విషయాన్ని చెప్పింది. రెండో సారి తప్పు చేయడం వల్ల పంజాబ్ జట్టు మొత్తానికి ఫైన్ వేశారు. ఇంపాక్ట్ ప్లేయర్‌తో పాటు ఆటగాళ్లు అందరిపై ఆరు లక్షలు లేదా మ్యాచ్ ఫీజులో 25 శాతం కోత విధించనున్నారు.

## బ్యాటింగ్ లో దూకుడే కాదు.. సంస్కారంలోనూ తోపే.! ఆశిష్ నెహ్రా కాళ్లకు మొక్కిన వైభవ్



స్పోర్ట్స్ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): వైభవ్ సూర్యవంశీ.. ఈ పేరు గురించి ప్రత్యేకంగా పరిచయాలు అవసరం లేదు. క్రికెట్ ప్రపంచంలో తన వయసుకి తన ఆడే ఆట తీరుకి అసలు సంబంధమే ఉండదు. అతడు బ్యాటింగ్ ఆడే సమయంలో ఎదుట ఎంత తోపు బౌలర్ అయినా సరే.. అయితే నాకేంటి అన్నట్లుగా బంతిని బౌండరీని దాటించడమే లక్ష్యంగా బడుతాడు. ఇక ప్రస్తుతం జరుగుతున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో తన మెరుపు బ్యాటింగ్ తో రాజస్థాన్ రాయల్స్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ మరోసారి తన మార్క్ స్టైల్ ఇన్నింగ్స్ తో అందరిని ఆకట్టుకున్నాడు. కేవలం 15 బంతుల్లో అర్ధ సెంచరీని నమోదు చేసాడు ఈ చిచ్చర పిడుగు. ఈ దెబ్బతో రాజస్థాన్ రాయల్స్ భారీ విజయాన్ని అందుకుంది.

అయితే ఇప్పుడు వైభవ్ సూర్యవంశీ తన బ్యాటింగ్ తో కాకుండా సంస్కారంతో అందరి మనసు గెలుచుకున్నాడు. గుజరాత్ టైటాన్స్ తో జరగనున్న కీలక పోరుకు ముందు అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన సంఘటన ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ప్రాక్టీస్ సెషన్ సమయంలో గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్, టీమిండియా మాజీ పేసర్ ఆశిష్ నెహ్రా ఎదురవగానే వైభవ్ సూర్యవంశీ ఏమాత్రం తడబడకుండా ఆయన కాళ్లకు మొక్కి ఆశీర్వాదం తీసుకున్నాడు. ఈ దృశ్యం చూసిన నెహ్రా వెంటనే ఆ కుర్రాడిని పైకి లేపి ఆలింగనం చేసుకుని వెన్నుతట్టి ప్రోత్సహించారు. మైదానంలో ప్రత్యర్థులైనా, బయట పెద్దల పట్ల వైభవ్ చూపిన పద్ధతిని చూసి క్రికెట్ అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు.

ఇక ఐపీఎల్ అరంగేట్రం చేసినప్పటి నుండి వైభవ్ వెనుదిరిగి చూడలేదు. ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా, సౌతాఫ్రికా వంటి జట్లపై యూత్ వన్డే సిరీస్ లలో పరుగుల వరద పారించాడు. ముఖ్యంగా అండర్-19 వరల్డ్ కప్ ఫైనల్ లో ఇంగ్లాండ్‌పై కేవలం 80 బంతుల్లో 175 పరుగులు చేసి భారత్ కు టైటిల్ అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఇప్పటివరకు 8 ఐపీఎల్ మ్యాచ్లో 304 పరుగులు చేసిన వైభవ్, 200ం స్ట్రైక్ రేట్ తో విధ్వంసం సృష్టిస్తున్నాడు. చూడాలి మరి నేడు జరగనున్న మ్యాచ్‌లో ఇంకా ఎన్ని రికార్డ్స్ సృష్టిస్తాడో..

## లండన్‌కి మకాం మార్చిన కోహ్లీ?.. విదేశీ ప్లేయర్ అంటూ ట్రోల్స్.. స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన విరాట్!



స్పోర్ట్స్ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): విరాట్ కోహ్లీ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో దుమ్ము రేపుతున్నాడు. మొదటి మ్యాచ్‌లో మంచి ఫామ్‌లో ఉన్నట్లు కనిపించాడు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌తో జరిగిన సీజన్ ఆరంభ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. గత సీజన్‌లో తొలిసారిగా కైవసం చేసుకున్న టైటిల్‌ను కాపాడుకోవడంలో ఆర్‌సీబీకి విరాట్ అండగా ఉన్నాడు. అయితే, ఈ టోర్నీకి ముందు కోహ్లీ పెద్దగా ప్రాక్టీస్ సెషన్లలో కనిపించలేదు. జనవరిలో జరిగిన వన్డే సిరీస్ తర్వాత సుదీర్ఘ విరామం తీసుకున్న కోహ్లీ తన కుటుంబంతో కలిసి లండన్‌లో ఎక్కువ సమయం గడిపాడు. భారత్‌లో తనపై ఉండే విపరీతమైన క్రేజ్, నిరంతర నిఘా నుంచి దూరంగా ఉండేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. అయితే.. ఎక్కువగా లండన్‌లో ఉండటంపై సోషల్ మీడియాలో చర్చలు జోరందుకున్నాయి. తాజాగా ఆర్‌సీబీ కంటెంట్ క్రియేటర్ 'మిస్టర్ నాగ్స్' (డానిష్ సేత్) తో జరిగిన సరదా సంభాషణలో ఒక ఆసక్తికర ప్రశ్న ఎదురైంది. "కోహ్లీ లండన్‌లో ఉంటున్నారు కాబట్టి.. ఆర్‌సీబీ ఈసారి నలుగురు కాదు, ఐదుగురు ఓవర్సీస్ (విదేశీ) ప్లేయర్లతో ఆడుతోందని అందరూ జోకులు వేస్తున్నారు, దీనిపై మీరేమంటారు?" అని అడగ్గా.. కోహ్లీ నవ్వుతూ తనదైన శైలిలో సమాధానమిచ్చాడు. "నన్నెందుకు అడుగుతున్నావు? వెళ్లి ఆ విదేశీ ఆటగాళ్లనే అడుగు. నేనేం ఓవర్సీస్ ప్లేయర్‌ని కాదు కదా? నేనేమైనా విదేశీ ఆటగాడిలా కనిపిస్తున్నానా?" అంటూ సరదాగా కొట్టిపారేశారు.

ఇదిలా ఉండగా.. విరాట్ కోహ్లీ.. భార్య, పిల్లలతో కలిసి త్వరలో లండన్‌లో స్థిరపడతాడని గతంలో వార్తలు వైరల్ అయ్యాయి. తన రిటైర్మెంట్ అనంతరం మిగిలిన జీవితాన్ని లండన్‌లోనే గడపాలనుకుంటున్నాడట. ఈ విషయాన్ని కోహ్లీ చిన్ననాటి కోచ్ రాజ్‌కుమార్ శర్మ గతంలో వెల్లడించారు. గత కొన్నేళ్లుగా కోహ్లీ తరచూ లండన్‌లో పర్యటనకు వెళ్లడం దీనికి బలం చేకూరుస్తోంది. కోహ్లీ, అనుష్క దంపతుల కుమారుడు అకాయ్ సైతం లండన్‌లోనే జన్మించడం గమనార్హం. కోహ్లీ కుటుంబం గతేడాది, ఈ ఏడాది సైతం ఎక్కువ కాలం లండన్‌లో గడిపింది. అక్కడ కోహ్లీకి ఆస్తులు కూడా ఉన్నాయట. 'అవును.. విరాట్ తన పిల్లలు, భార్య అనుష్క శర్మతో కలిసి లండన్ వెళ్లాలని యోచిస్తున్నాడు. అతను భారత్‌ను వదిలి అతి త్వరలో యూకేకు షిఫ్ట్ కాబోతున్నాడు. అయితే, ప్రస్తుతం కోహ్లీ క్రికెట్‌తో పాటు కుటుంబ సభ్యులతో ఎక్కువ సమయం గడుపుతున్నాడు' అని గతంలో రాజ్‌కుమార్ శర్మ తెలిపారు.

## చెపాక్‌లో ఆయుష్ మాత్రే సంచలనం.. సురేష్ రైనా 18 ఏళ్ల రికార్డు బ్రేక్



స్పోర్ట్స్ న్యూస్, 04 ఏప్రిల్ (క్రాంతి న్యూస్): ఐపీఎల్ 2026 లో యువ ప్లేయర్లు సంచలనంగా మారుతున్నారు. శుక్రవారం రాత్రి పంజాబ్ కింగ్స్‌తో జరిగిన ఉత్కంఠభరిత పోరులో చెన్నై సూపర్ కింగ్స్ ఓటమి పాలైనప్పటికీ, ఆ జట్టు యువ బ్యాటర్ ఆయుష్ మాత్రే తన అద్భుత ప్రదర్శనతో అందరి మనసు గెలుచుకున్నాడు. కేవలం 43 బంతుల్లో 73 పరుగులు (6 ఫోర్లు, 5 సిక్సర్లు) చేసిన మాత్రే, చెన్నై జట్టుకు 209 పరుగుల భారీ స్కోరును అందించడంలో కీలక పాత్ర పోషించాడు. ఈ క్రమంలోనే చెన్నై హోమ్ గ్రౌండ్ అయిన చపాక్ స్టేడియంలో ఐపీఎల్ దిగ్గజం సురేష్ రైనా పేరిట ఉన్న 18 ఏళ్ల నాటి రికార్డును మాత్రే తుడిచిపెట్టాడు.

కేవలం 18 ఏళ్ల 261 రోజుల వయసులోనే చెపాక్ స్టేడియం లో హాఫ్ సెంచరీ సాధించిన అత్యంత పిన్నవయస్కుడైన సీఎస్‌కే ప్లేయర్‌గా ఆయుష్ మాత్రే చరిత్ర సృష్టించాడు. అంతకుముందు 2008లో ముంబై ఇండియన్స్‌పై రైనా (21 ఏళ్ల 148 రోజులు) చేసిన హాఫ్ సెంచరీనే ఇప్పటివరకు రికార్డుగా ఉండేది. ఈ ఇన్నింగ్స్‌తో ఆయుష్ మాత్రే, పృథ్వీ షా, వైభవ్ సూర్యవంశీ సరసన 19 ఏళ్ల లోపే ఒకటి కంటే ఎక్కువ ఐపీఎల్ హాఫ్ సెంచరీలు చేసిన ఎలైట్ లిస్టులో చేరాడు. ముంబైకి చెందిన ఈ యువ ఆటగాడు గత ఏడాది అండర్-19 ప్రపంచకప్‌లో భారత్‌ను విజేతగా నిలబెట్టడంలోనూ కీలక పాత్ర పోషించాడు. ఇప్పుడు ఐపీఎల్ వేదికగా రైనా వంటి దిగ్గజాల రికార్డులను బ్రేక్ చేస్తూ టీమ్ ఇండియా భవిష్యత్ ఆశాకిరణం గా మారుతున్నాడు.

# హిస్టరీ క్రియేట్ చేసిన రష్మిక మందన్న



## తొలి భారతీయ నటిగా అరుదైన గ్లోబల్ రికార్డు!




భారతీయ చలనచిత్ర పరిశ్రమ గర్వపడేలా నేషనల్ క్రష్ రష్మిక మందన్న అంతర్జాతీయ స్థాయిలో మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకున్నారు. కేవలం టాలీవుడ్, బాలీవుడ్, కోలీవుడ్ మాత్రమే కాకుండా, ఇప్పుడు ఏకంగా జపాన్ వేదికగా గ్లోబల్ ఐకాన్‌గా తన సత్తా చాటుతున్నారు. ప్రతిష్టాత్మకమైన 'క్రంచీరోల్ యానిమే అవార్డ్స్ 2026' లో ప్రజెంటర్‌గా రష్మిక ఎంపికయ్యారు. ఈ గౌరవం దక్కించుకున్న తొలి భారతీయ సినీ సెలబ్రిటీగా ఆమె సరికొత్త చరిత్ర సృష్టించారు. యానిమేషన్ ప్రపంచంలో ఆస్కార్ వంటి గుర్తింపు ఉన్న ఈ అవార్డుల వేడుకలో పాల్గొనడం అంటే మామూలు విషయం కాదు. గత ఏడాది (2024)లో కూడా రష్మిక ఈ వేదికపై మెరిసి, ప్రపంచవ్యాప్తంగా ఉన్న యానిమే ప్రేమికులను ఆకట్టుకున్నారు. అయితే, ఇప్పుడు వరుసగా రెండోసారి ఈ ప్రతిష్టాత్మక ఆహ్వానాన్ని అందుకోవడం విశేషం.

మే 23న టోక్యోలో అంగరంగ వైభవంగా జరగనున్న ఈ పదో ఎడిషన్ అవార్డ్స్ వేడుకలో రష్మిక హాలీవుడ్ దిగ్గజాలతో కలిసి విజేతలకు అవార్డులు అందించనున్నారు. జపాన్‌లో యానిమే సంస్కృతికి ఎంత ప్రాధాన్యత ఉందో అందరికీ తెలిసిందే. రష్మిక స్వతహాగా పెద్ద యానిమే ఫ్యాన్. గతంలో ఆమె 'నరుటో' వంటి యానిమే సిరీస్‌ల గురించి చేసిన సోషల్ మీడియా పోస్టులు జపనీస్ ఫ్యాన్స్‌ను విపరీతంగా ఆకట్టుకున్నాయి. దీనికి తోడు 'పుష్ప: ది రైజ్' సినిమాతో జపాన్‌లో ఆమెకు విపరీతమైన ఫాలోయింగ్ పెరిగింది. రష్మికలోని ఎనర్జీ, ఆమె ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ యానిమే క్యారెక్టర్లను పోలి ఉంటాయని అక్కడి వారు భావిస్తుంటారు. అందుకే, అంతర్జాతీయ నిర్వాహకులు ఆమెను మళ్లీ ప్రజెంటర్‌గా ఎంపిక చేశారని అంతా చర్చించుకుంటున్నారు. ఇక ఈ వార్త బయటకు వచ్చిన నిమిషాల్లోనే సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. విజయ్ దేవరకొండ ఫ్యాన్స్ "సూపర్ వదినమ్మ.. నీ రేంజ్ మామూలుగా లేదుగా!" అంటూ కామెంట్లు పెడుతూ రచ్చ చేస్తున్నారు. భారతీయ జెండాను జపాన్ గడ్డపై ఎగరేయడానికి సిద్ధమవుతున్న రష్మికకు అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# యంగ్ హీరోలో ఆ కసి ఉంది



టాలీవుడ్ బేబమ్మ కృతి శెట్టి ప్రస్తుతం కోలీవుడ్‌లో తన లక్ పరీక్షించుకుంటోంది. 'ఉప్పెన'నతో ఓవర్ నైట్ స్టార్ అయిన ఈ బ్యూటీకి తెలుగులో వరుస ఫ్లాపులు ఎదురవ్వడంతో తమిళ ఇండస్ట్రీపై కన్నేసింది. ప్రస్తుతం వరుసగా తమిళ్ ప్రాజెక్టులతో బిజీగా ఉన్న ఈ భామ, తాజాగా ప్రదీప్ రంగనాథన్ సరసన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' అనే సైన్స్ ఫిక్షన్ మూవీతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. విఘ్నేష్ శివన్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఏప్రిల్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ క్రమంలో.. ప్రమోషన్లలో పాల్గొన్న కృతి, తన వ్యక్తిగత జీవితంలో జరిగిన ఒక చేదు అనుభవాన్ని పంచుకుంటూ షాకింగ్ కామెంట్స్ చేసింది. సోషల్ మీడియాలో కృత్రిమ మేధస్సు సృష్టిస్తున్న అలజడిపై కృతి ఆందోళన వ్యక్తం చేసింది. ఇటీవల ఒక వ్యక్తితో తను సన్నిహితంగా ఉన్నట్లుగా ఒక ఫేక్ ఫోటో నెట్టింట వైరల్ అయ్యిందని, అది చూసి తన సొంత తల్లి కూడా దిగ్భ్రాంతికి గురయ్యారని వెల్లడించింది.

"ప్రముఖులకే ఇలాంటి పరిస్థితి ఉంటే, ఇక సామాన్య మహిళల భద్రత ఏమిటి? ఏది నిజమో, ఏది నకిలీనో గుర్తించడం రోజురోజుకూ కష్టమవుతోంది" అని ఆమె ప్రశ్నించింది. తన ఫోటోలను మార్ఫింగ్ చేసి ఇలా ప్రచారం చేయడంపై కృతి తీవ్రంగా స్పందించింది. ఇక సినిమా విశేషాల గురించి చెబుతూ.. హీరో ప్రదీప్ రంగనాథన్‌లో ఒక తెలియని కసి ఉందని, ప్రతి సీన్ కోసం అతను ఎంతో శ్రమిస్తాడని కొనియాడింది. తన కసి చూసిన తాను చాలా ఆశ్చర్యపోయానని తెలిపింది. అలాగే ఈ సినిమాలో ప్రదీప్ తండ్రిగా నటించిన సీమాన్ గురించి చెబుతూ.. "ఆయన పదజాలం అద్భుతం. సెల్ఫీ లేదా మొబైల్ వంటి ఇంగ్లీష్ పదాలను కూడా వాడకుండా స్వచ్ఛమైన తమిళంలోనే మాట్లాడాలని ఆయన నన్ను పట్టుబట్టేవారు. ఆయనతో మాట్లాడటం వల్ల నా భాష చాలా మెరుగైంది" అని షూటింగ్ ముచ్చట్లను పంచుకుంది.



# ఐశ్వర్య రాయ్‌తో విడాకులు..?

బాలీవుడ్ మోస్ట్ అడోరబుల్ కపుల్ ఐశ్వర్య రాయ్, అభిషేక్ బచ్చన్ విడాకులు తీసుకోబోతున్నారంటూ గత కొద్ది కాలంగా సోషల్ మీడియాలో రకరకాల పుకార్లు షికారు చేస్తున్నాయి. వీరిద్దరి మధ్య మనస్పర్థలు తలెత్తాయని, త్వరలోనే విడిపోబోతున్నారంటూ వస్తున్న వార్తలపై అభిమానులు ఆందోళన చెందారు. ఈక్రమంలో.. తాజాగా ఈ రూమర్లకు అభిషేక్ బచ్చన్ తనదైన శైలిలో ఫుల్ స్టాప్ పెట్టారు. తమ బంధం గురించి అభిషేక్ మాట్లాడుతూ.. "నా భార్య తన కెరీర్‌ను వదులుకుంటేనే నేను సురక్షితంగా ఉంటాను అని భావించే వ్యక్తిని కాను. అలాంటి అభద్రతాభావం మా మధ్య అస్సలు లేదు. మా నాన్న అమితాబ్ బచ్చన్ కంటే నా తల్లి జయా బచ్చన్ పెద్ద స్టార్‌గా ఉన్న సమయంలోనే వారు పెళ్లి చేసుకున్నారు. ఆ వారసత్వాన్ని, వారి మధ్య ఉన్న గౌరవాన్ని చూస్తూ పెరిగాను.

ఐశ్వర్య సాధించే విజయాలు నాకు గర్వకారణమే తప్ప, అవి మా మధ్య ఎప్పుడూ ఈగో సమస్యలను తీసుకురావు" అని స్పష్టం చేశారు. తన కూతురు ఆరాధ్య గురించి చెబుతూ.. "పిల్లలకు నీతులు చెప్పడం కంటే మన ప్రవర్తన ద్వారా ఆదర్శంగా నిలవడమే నిజమైన పెంపకం అని నేను నమ్ముతాను. తండ్రులు గొప్ప టీచర్స్ కాలేకపోవచ్చు కానీ, బిడ్డకు సరైన విలువలను అందించడంలో ఐశ్వర్య, నేను ఎప్పుడూ ఒకే మాట మీద ఉంటాం" అని తెలిపారు. దాదాపు రెండు దశాబ్దాల వైవాహిక జీవితాన్ని పూర్తి చేసుకోబోతున్న ఈ జంటపై ఇలాంటి పుకార్లు రావడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ఇలాంటి వార్తలు వచ్చినప్పుడు వారు క్లారిటీ ఇచ్చారు. ఇప్పుడు మరోసారి అభిషేక్ స్పందించడంతో ఈ విడాకుల పుకార్లకు పూర్తిగా చెక్ పడినట్లయింది.



# నా సినిమాలతో అందరూ బాగుపడ్డారు

వరుస విజయాలతో బాక్సాఫీస్ వద్ద తనకంటూ ఒక ప్రత్యేక బ్రాండ్‌ను క్రియేట్ చేసుకున్న హీరో అడివి శేష్. తన తదుపరి చిత్రం 'డెకాయిట్' తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. మృణాల్ ఠాకూర్‌తో ఆయన కెమిస్ట్రీ ఈ సినిమాకు మెయిన్ హైలైట్ కానుంది. ఈ చిత్రంతో ఏప్రిల్ 10న విడుదల కాబోతున్న తరుణంలో శేష్ వరుస ప్రమోషన్స్ లో పాల్గొంటున్నారు. ఇందులో భాగంగా ఓ ఇంటర్వ్యూలో తన సినీ ప్రయాణంలోని కీలక విషయాలను పంచుకున్నారు. ముఖ్యంగా తన సినిమాలను నమ్మి పెట్టుబడి పెట్టిన నిర్మాతలకు ఇప్పటివరకు నష్టాలు రాలేదని ఆయన గర్వంగా చెప్పుకొచ్చారు. 'ఇప్పటివరకు నాతో పని చేసిన ప్రొడ్యూసర్స్ అందరూ లాభాలు గడించారు. వాళ్ళు పెట్టిన ప్రతి రూపాయికి న్యాయం జరిగిందని నేను నమ్ముతున్నాను' అని శేష్ పేర్కొన్నారు. కేవలం నటుడిగానే కాకుండా, స్క్రిప్ట్ విషయంలో కూడా శేష్ తీసుకునే జాగ్రత్తలే ఆయన సినిమాల మినిమమ్ గ్యారెంటీ సక్సెస్‌కు కారణమని ఇండస్ట్రీ టాక్. అలాగే తన కెరీర్‌లో మర్చిపోలేని సినిమా గురించి ప్రస్తావిస్తూ.. "గూఢచారి నా జీవితాన్ని పూర్తిగా మార్చేసింది. ఆ సినిమా ఇచ్చిన సక్సెస్ వల్లే ఈరోజు నేను ఇలాంటి భారీ ప్రాజెక్టులు చేయగలుగుతున్నాను' అని ఎమోషనల్ అయ్యారు. ఆ సినిమాతో వచ్చిన గుర్తింపు శేష్‌ను కేవలం తెలుగులోనే కాకుండా పాన్ ఇండియా స్థాయిలో ఒక నమ్మకమైన హీరోగా నిలబెట్టింది.

Printed, Published and owned by ---------------------, Printed at ---------------------, H.No. 00000000, #####, #####, 3#####, ##### #####. Telangana State,
Published from ##### #####, H.No. 000000000, ##### #####, ##### #####, ##### ##### ##### #####. ##### #####, Telangana State. Editor: asfghjklqwertt, RNI. No. APTEL/0000/00000, Cell: 1234567890, 0987654321 Email: sample@company.com